తెలంగాణ

# తెలుగు-వెలుగు

తెలుగు జాతీయ దినపత్రిక

ప్రతిక్షణం ప్రజల పక్షం








సంపుటి :03, సంచిక :23 హైదరాబాద్: సంపాదకులు: గున్నాల అనిల్ రెడ్డి, శుక్రవారం జులై 18, 2025, పేజీలు -12, వెల -5/-

Published from: Hyderabad, Rangareddy, Nizamabad, Adilabad, And Bhadradri Kothagudem, Vijayavada, Vishakapatnam, Kurnool, Anantapur


# విలన్ల అరెస్ట్ క్లైమాక్స్‌లోనే

కేసీఆర్ కుటుంబం కడుపునిండా విషం పెట్టుకుని మాట్లాడుతోందని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ అసెంబ్లీకి వచ్చి ప్రభుత్వానికి తగిన సూచనలు ఇవ్వాలని.. వాటిని స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఢిల్లీలో కేంద్ర మంత్రులతో జరిగిన సమావేశాల అనంతరం మీడియాతో చిట్‌చాట్‌లో సీఎం రేవంత్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు.

## ఢిల్లీలో చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి



- కెసిఆర్ కుటుంబం కడుపునిండా విషమే
- ఢిల్లీకి వెళ్లకుండా ఫామ్‌హౌజ్‌కు వెళ్లాలా
- కేంద్రంతో చర్చించకుంటే సమస్యలకు పరిష్కారమెలా
- పక్క రాష్ట్ర సిఎంతో చర్చలు జరపకుంటే ఎలా
- తుమ్మడిహట్టికోసం మహాసిఎంతో మాట్లాడుతా
- కేంద్రమంత్రికిషన్ రెడ్డి లేఖలుకాదు..ప్రణాళికతో రావాలి
- అన్ని కేసులపైనా పక్కా విచారణ జరుగుతోంది
- సిబిఐ పేరుతో రాజకీయం చేయాలనుకుంటున్న బిజెపి
- తన సవాల్ కెసిఆర్‌కే తప్ప కెటిఆర్‌కు కాదు

**న్యూఢిల్లీ,జూలై17(తెలుగు - వెలుగు):**పలు అంశాలపై స్పష్టత ఇచ్చారు. తన పాలనపై విమర్శలు చేసే ప్రత్యర్థులపై సూటిగా వ్యాఖ్యలు చేశారు. ముఖ్యంగా బీజేపీ, బీఆర్ఎస్ నేతలపై ఘాటైన పదజాలంతో ప్రస్తావించారు.కేంద్రంతో చర్చలు జరుపకుంటే సమస్యలు ఎలా పరిష్కారం అవుతాయని ప్రశ్నించారు సీఎం. రాష్ట్రానికి సంబంధించి పలు ముఖ్యమైన అంశాలను ఢిల్లీలో కేంద్ర మంత్రులతో చర్చించామని తెలిపారు. ఇండియా, పాకిస్తాన్ మధ్యే నీటి పంపిణీపై చర్చలు జరుగుతుంటే, నేను పక్క రాష్ట్రం సీఎంతో మాట్లాడితే తప్పేంటని ఆయన ప్రశ్నించారు. తుమ్మిడిహట్టి ప్రాజెక్టు కోసం మహారాష్ట్రలో పర్యటిస్తానని సీఎం తెలిపారు. రెండున్నరేళ్లలో లక్ష ఉద్యోగాలు ఇచ్చి తీరుతామన్నారు. బతుకమ్మ చీరలు, కేసీఆర్ కిట్ తప్ప పాత పథకా లన్నీ అమల్లోనే ఉన్నాయని చెప్పారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి లేఖలు రాయడం కాదని.. ప్రణాళికతో ముందుకు రావాలని సూచించారు.ఆయనతో కలిసి పనిచేసేం దుకు సిద్ధంగాఉన్నట్లురేవంత్‌తెలిపారు.నదులఅనుసంధానం కోసం కేంద్రం ప్రయత్నిస్తోంది.

మిగతాది 2లో...



# నాటో ద్వంద్వ ప్రమాణాలు

- నాటో చీఫ్ వార్నింగ్ పై భారత్ స్పందన
- రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలకు నాటో చీఫ్ హెచ్చరిక
- 100 శాతం సెకండరీ ఆంక్షలు విధిస్తామని స్పష్టీకరణ
- నాటో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందన్న భారత విదేశాంగ శాఖ

**న్యూఢిల్లీ,జూలై17(తెలుగు - వెలుగు):** రష్యాతో వాణిజ్య సంబంధాలను కొనసాగిస్తే తీవ్ర ఆంక్షలు విధించే అవకాశం ఉందని నాటో (నార్త్ అట్లాంటిక్ ట్రీటీ ఆర్గనైజేషన్) సెక్రటరీ జనరల్ మార్క్ రూట్ హెచ్చరించిన నేపథ్యంలో, భారత్ గట్టి స్పందనను వ్యక్తం చేసింది. ఈ విషయంపై ద్వంద్వ ప్రమాణాలను అనుసరించవద్దని భారత విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రంధీర్ జైస్వాల్ స్పష్టం చేశారు. భారత్‌కు ఇంధన భద్రత అత్యంత ప్రాధాన్యత అని, ఈ విషయంలో మార్కెట్‌లో అందుబాటులో ఉన్న అవకాశాలు మరియు ప్రపంచ పరిస్థితుల ఆధారంగా నిర్ణయాలు తీసుకుంటామని ఉద్ఘాటించారు.మార్క్ రూట్, అమెరికా సెనేటర్లతో కలిసి వాషింగ్టన్‌లో జరిగిన ఒక సమావేశంలో, భారత్, చైనా, బ్రెజిల్‌లు రష్యాతో వాణిజ్యాన్ని కొనసాగిస్తే 100 శాతం సెకండరీ ఆంక్షలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు మిగతాది 2లో...

## ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు..



- స్పందించిన బండి సంజయ్
- కేసీఆర్ చేసిన పాపాల వల్ల నోటీసులు వచ్చాయన్న బండి సంజయ్
- తనతో పాటు కుటుంబ సభ్యుల ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపణ
- తనకు తెలిసిన సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానన్న బండి సంజయ్

2లో.

# క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

## సిఎం రేవంత్‌కు కెటిఆర్ ఘాటు హెచ్చరిక

- అసత్య ఆరోపణలకు మూల్యం తప్పదు
- తనకు డ్రగ్స్ కేసులతో సంబంధాలు ఉన్నట్లు ఆధారాలు ఉన్నాయా అని ప్రశ్న
- ఆధారాలు ఉంటే బయటపెట్టాలని డిమాండ్
- అసత్య ఆరోపణలు చేసిన రేవంత్ రెడ్డిని కోర్టుకు లాగుతానని హెచ్చరిక




**హైదరాబాద్,జూలై17(తెలుగు - వెలుగు):** తనపై అసత్య ఆరోపణలు చేసిన సిఎం రేవంత్ రెడ్డిపై కేసు వేస్తానని కెటిఆర్ అన్నారు. మీడియాతో చిట్‌చాట్ పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి తనపై అసత్య ఆరోపణలు చేశారని కేటీఆర్ అన్నారు. దిల్లీలో సీఎం చేసిన వ్యాఖ్యలపై ఆయన తీవ్రంగా స్పందించారు

మిగతాది 2లో...

# హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి ఊరట

## గచ్చిబౌలి పిఎస్ కేసు కొట్టివేత




**హైదరాబాద్,జూలై17(తెలుగు - వెలుగు):** తెలంగాణ హైకోర్టులో సీఎం రేవంత్ రెడ్డికి భారీ ఊరట దక్కింది. రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఓ కేసును హైకోర్టు కొట్టేసింది. కాగా, సొసైటి స్థలాన్ని ఆక్రమించేందుకు ప్రయత్నించారని 2016లో రేవంత్ రెడ్డి, ఆయన సోదరుడు కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీస్ స్టేషన్లో పెద్దిరాజు అనే వ్యక్తి ఫిర్యాదు చేశాడు. పెద్దిరాజు ఫిర్యాదు మేరకు రేవంత్ రెడ్డి, కొండల్ రెడ్డిపై గచ్చిబౌలి పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసును కొట్టేయాలని రేవంత్ రెడ్డి 2020లో తెలంగాణ హైకోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో ఇరువర్గాల వాదనలు విన్న హైకోర్టు జూన్ 20న తీర్పు రిజర్వ్ చేసింది. తాజాగా గురువారంఈ కేసు తీర్పు వెల్లడించింది హైకోర్టు. ఫిర్యాదుదారుడు చేసిన ఆరోపణల్లో సరైన సాక్ష్యాధారాలు లేకపోవడంతో రేవంత్ రెడ్డిపై గచ్చిబౌలి పీఎస్‌లో నమోదైన కేసును హైకోర్టు కొట్టేసింది.

# ఆమోదయోగ్యమే

## బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

- న్యాయనిపుణలుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి
- బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు
- తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం



**హైదరాబాద్,జూలై17(తెలుగు - వెలుగు):** బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.

మిగతాది 2లో...

# ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు

- పునరుత్పాదక ఇంధనాలపై సహకారం
- సౌరవిద్యుత్ ఉత్పత్తి జోన్‌లను గుర్తించాలి
- సిఎం రేవంత్‌కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖ



**హైదరాబాద్,జూలై17(తెలుగు - వెలుగు):**పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలకు తెలంగాణ ప్రభుత్వం సహకారం అందించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి బహిరంగ లేఖ రాశారు. తెలంగాణలోని అధిక సౌర విద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను ఏర్పాటు- చేయాలన్నారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని చెప్పారు. మిగతాది 2లో...

# హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు

- తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సంచలన ఆరోపణలు - హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు ఉన్నారన్న టీసీఏ - ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు ఫిర్యాదు




2లో.

శుక్రవారం, 18 జులై 2025

తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# విలన్ల అరెస్ట్ క్లైమాక్స్‌లోనే

(మొదటి పేజి తరువాయి)

ఇచ్చంపల్లి నుంచి కావేరికి అనుసంధా నించాలనే ప్రతిపాదన ఉంది. ప్రతిపక్షనేత పదవి ఇవ్వాలని కేసీఆర్‌ను కేటీఆర్ అడుగుతున్నారు. దానికి కేసీఆర్ అంగీకరించడం లేదు. సొంత వివాదాలతోనే ఆ కుటుంబానికి సరిపోతోంది. కేటీఆర్ నాయకత్వాన్ని కవిత ఒప్పుకోవడం లేదు. కేంద్రం పిలిచినప్పుడు వెళ్లకుండా.. కేసీఆర్ ఫాంహౌస్‌కు వెళ్లాలా?అక్కడికి వెళ్తే సమస్యలు ఎలా పరిష్కారమవుతాయి?హైదరాబాద్‌లో లోకేశ్‌ని కేటీఆర్ చీకట్లో ఎందుకు కలిశారు? కేదార్ అనే వ్యక్తితో కలిసి కేటీఆర్ దుబాయ్‌లో డ్రగ్స్ తీసుకున్నారు. డ్రగ్స్ కలగలిపి తీసుకోవడం వల్లే కేదార్ మరణించాడు. ఆయన మరణంపై పూర్తినివేదిక ఉంది. మద్యంలో కాక్టెయిల్ విన్నాం.. డ్రగ్స్‌లో తొలిసారి కాక్‌టెయిల్ అని వింటు-న్నాం. అవసరమైనప్పుడు కేదార్ మరణానికి గల కారణాల రిపోర్టును బయటపెడతాం. ఆ రిపోర్టును అసెంబ్లీలో పెట్టడానికీ సిద్ధమే. నేను చర్చిస్తానంటోంది ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో మాత్రమే.. కేటీఆర్‌తో కాదని స్పష్టం చేశారు. ఢిల్లీకి వెళ్లడం నేరంగా మాట్లాడుతున్నారు.. కేంద్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రంతోనే మాట్లాడాలన్నారు. ఢిల్లీకి వెళ్లకుండా ఎక్కడికి వెళ్లాలి.. ఫామ్ హౌస్ కి వెళ్ళాలా? అని ఫైర్

అయ్యారు. 33, 34 సార్లు ఢిల్లీకి వచ్చానని.. 48 సార్లు వచ్చానని మాట్లాడుతున్నారన్నారు. తన ప్రియారిటి రాష్ట్రమని.. వ్యూహాత్మకంగా వ్యవహరిస్తూ , వివాదాలను పరిష్కరించుకోవడం ముఖ్యమన్నారు. వ్యూహంతో పని చేస్తున్నామని.. గత ప్రభుత్వం సాధించనివి ఎన్నో.. తాను సాధించానన్నారు. ఢిల్లీలో కేంద్రం ఉన్నప్పుడు, ఇక్కడికి వచ్చే రాష్ట్రం కోసం మాట్లాడాలన్నారు. తాను ఎవరికైనా భయపడితే రేవంత్ రెడ్డిని కాదని ఫైర్ అయ్యారు.. రాష్ట్ర అవసరాల కోసం ఢిల్లీతోపాటు, అవసరమైతే రాష్ట్రాలకు కూడా వెళ్లాల్సి ఉంటుందన్నారు. త్వరలోనే మహారాష్ట్రకు వెళ్తామని.. నీటి ప్రాజెక్టులకు సంబంధించిన అంశాలపై అక్కడ మాట్లాడుతామన్నారు.బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్ర జలశక్తి శాఖ ఎలాంటి చర్చలు జరగలేదని ప్రకటించిందని సీఎం తెలిపారు. అయితే, తాను ఇప్పటికే మూడు సమస్యలను పరిష్కరిం చానని పేర్కొన్నారు. మిగిలిన సమస్యలపై అధికారులు, సాంకేతిక నిపుణుల కమిటీ- చర్చిస్తుందని వివరించారు. నేను ఇంజనీర్ కాదు... సాంకేతిక అధ్యయనం తర్వాతే నిర్ణయం తీసుకుంటాం అని పేర్కొన్నారు. ప్రజలు నాకు అధికారం ఇచ్చారు.. రాష్ట్ర సమస్యలను కేంద్రానికి తీసుకెళ్లడం నా బాధ్యతని సీఎం స్పష్టం చేశారు. ఢిల్లీకి కాకుండా ఫామ్ హౌస్‌కు వెళ్తే సమస్యలు పరిష్కారం కావు అని పరోక్షంగా కేసీఆర్‌పై విమర్శలు చేశారు. నెలకు ఖచ్చితంగా రెండు సార్లు ఢిల్లీకి వెళ్లి కేంద్ర మంత్రులతో సమన్వయం చేసుకుంటానని హామీ ఇచ్చారు.ప్రతిపక్ష నేత కేసీఆర్‌తో అసెంబ్లీలో చర్చకు తాను సిద్ధమని స్పష్టం చేశారు. కేటీఆర్ నాయకత్వాన్ని చెల్లెలే అంగీకరించడం లేదు. గతంలో సవాల్ విసిరితే పారిపోయారని అంటూ తీవ్ర విమర్శలు చేశారు. గంజాయి బ్యాచ్‌కి నేను భయపడను. భయపడి ఉంటే నేను రేవంత్ రెడ్డి అవుతానా? అంటూ విరుచుకుపడ్డారు. బీసీ రిజర్వేషన్లపై మా వ్యూహం మాకుందని, కేటీఆర్ డ్రగ్స్ కేసుపై, గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుందన్నారు. విలన్లు క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారని, కేటీఆర్ లోకేష్ ల మీటింగ్ సంగతేంటని ఆయన ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బీసీ రిజర్వేషన్లపై సవాల్ విసిరిన రేవంత్.. ఫోన్ ట్యాపింగ్ పై కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్రంతో కలిసి పని చేస్తామని, కేసీఆర్ సభకు రావాలన్నారు. తనపై ఉన్న కేసులపై హడావుడి చేయడం లేదని, చట్టం తన పని తాను చేసుకుంటుందన్నారు. నేను హడావుడి చేస్తే మళ్లీ మీడియానే ప్రశ్నిస్తుంది అంటూ వ్యాఖ్యానించారు. బీజేపీ సీబీఐ కేసుల పేరుతో రాజకీయాలు చేయాలని చూస్తోందని ఆరోపించారు. రెండేళ్ల తర్వాత కార్పొరేషన్ నామినే-టె-డ్ పోస్టులను మళ్లీ భర్తీ చేస్తామని సీఎం ప్రకటించారు. గత ప్రభుత్వ అవినీతిపై విచారణ జరుగుతుంది. విలన్లు ఎప్పుడైనా క్లైమాక్స్ లోనే అరెస్ట్ అవుతారు. కాళేశ్వరం, ఫోన్ టాపింగ్, హెచ్‌ఎండిఏ ఎన్నో కేసులో విచారణ జరుగుతుంది. ఫోన్ టాపింగ్ కేస్ హైకోర్టు పర్యవేక్షణలో జరుగుతుంది. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు హైకోర్టుకు వివరిస్తున్నాం. ప్రభాకర్ రావు ఇండియాకు ఆలస్యంగా రావడానికి కారణం కేంద్ర ప్రభుత్వమే.. కేంద్రం ఎందుకు ప్రభాకర్ రావును తీసుకురాలేదని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ఈ కేసును సీబీఐకి ఇవ్వాలని కొందరు అడుగుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వ దర్యాప్తులో ఏం తప్పులున్నాయో ఎత్తి చూపించండి. రాష్ట్రంలో దర్యాప్తు జరుగుతున్న పలు కేసులను ఈడీ తీసుకుంది. ఈ కేసుల విచారణలో పురోగతి ఎందుకు లేదో కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చెప్పాలి. ప్రతిపక్ష నేతగా కేసీఆర్ ఢిల్లీకి వెళ్లవచ్చు. రాష్ట్రం కోసం ఆయన పనిచేస్తానంటే ఎవరూ అడ్డుకోరు. గతంలో డ్రగ్స్ కేసులో హైకోర్టు నుంచి స్టే తెచ్చుకుంది నేను కాదు. ఛాలెంజ్ చేయడం.. కోర్టుకెళ్లి స్టే తెచ్చుకోవడం కేటీఆర్‌కు అలవాటే. శాఖాపరమైన విచారణలు రాత్రికి రాత్రి పూర్తికావని అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుపై మాకు వ్యూహం ఉంది. 50 శాతం రిజర్వేషన్లు వద్దని 2018లో పంచాయతీరాజ్ చట్టంలో కేసీఆర్ మార్పులు చేశారు. 2014కు ముందు

34 శాతం ఉన్న రిజర్వేషన్లను 23 శాతానికి కుదించారు. రిజర్వేషన్ల కుదింపును సవరిస్తూ ఆర్డినెన్స్ తీసుకొచ్చాం. దీనిపై అవగాహన లేకుండా చాలా మంది మాట్లాడుతున్నారు. ముస్లిం రిజర్వేషన్లు స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచే ఉన్నాయి. భాజపా పాలిత రాష్ట్రాల్లోనూ వారికి రిజర్వేషన్లు అమలవుతున్నాయి. భాజపా అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లిం రిజర్వేషన్లు ఎత్తివేసిన తర్వాతే కిషన్‌రెడ్డి మాట్లాడాలని రేవంత్‌రెడ్డి అన్నారు.

# ప్రాజెక్టుకలు అసవరమైన భూ సేకరణకు మద్దతు

(మొదటి పేజి తరువాయి)

పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టుల ఏర్పాటుకు సాధ్యాసాధ్యాలు అధ్యయనం చేయాలని తెలిపారు. ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం ప్రభుత్వ మద్దతు అవసరమని కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి లేఖ రాశారు. కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని ప్రభుత్వ రంగ సంస్థలు ప్రతిపాదించిన పునరుత్పాదక ఇంధన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వ సహకారం కోరుతూ లేఖ రాశారు. బొగ్గు మంత్రిత్వ శాఖ పరిధిలోని కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు, ముఖ్యంగా కోల్ ఇండియా లిమిటెడ్, నేవేలీ లిగ్నైట్ కార్పొరేషన్ ఇండియా లిమిటెడ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంతో భాగస్వామ్యం కుదుర్చుకుని, సౌర, పవన విద్యుత్ ఎ÷-లాంట్లు-, పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టులు , బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్స్ వంటి కీలకమైన పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాజెక్టులు వచ్చే మూడేళ్లలో దాదాపు రూ.10 వేల కోట్ల పెట్టుబడులను ఆకర్శించనున్నాయన్నారు. తెలంగాణలోని అధిక సౌరవిద్యుదుత్పత్తి సామర్థ్యం గల జోన్‌లను గుర్తించి ఆయా ప్రాంతాల్లో సౌర విద్యుత్ ప్లాంట్లను అభివృద్ధి చేయడం గురించి ప్రస్తావించారు. గ్రిడ్ స్టెబిలిటీ-, ఎనర్జీ రిలయబిలిటీలను మరింత పెంచేలా అత్యాధునిక బ్యాటరీ ఎనర్జీ స్టోరేజ్ సిస్టమ్ ను అభివృద్ధి చేయడం ముఖ్యమని అన్నారు. ఈ ప్రతిపాదనలు, ప్రాజెక్టులకు భూసేకరణ, భూకేటాయింపు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మద్దతు అవసరమని కేంద్రమంత్రి లేఖలో పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టులు విజయవంతంగా అమలుకావడానికి రాష్ట్ర ప్రభుత్వం, సీపీఎస్‌యూల మధ్య నిర్మాణాత్మక భాగస్వామ్యం, సరైన సమన్వయం అత్యంత అవసరమని వెల్లడించారు. ఇందుకోసం ముఖ్యమంత్రి ప్రత్యేకమైన చొరవతీసుకోవాలని కోరుతున్నామన్నారు. పునరుత్పాదక విద్యుదుత్పత్తిలో తెలంగాణ సామర్థ్యాన్ని గుర్తిస్తూ రాష్ట్రంలో హరితాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సంపూర్ణమైన చిత్తశుద్ధితో సహకారం అందిస్తోందని చెప్పారు. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. భారతదేశ సుస్థిర విద్యుత్ వ్యవస్థలో తెలంగాణ పాత్ర కీలకం కానున్న సందర్భంలో ఈ ప్రాజెక్టుల ప్రాధాన్యత మరింత పెరగనుందన్నారు. పర్యావరణ పరిరక్షణ తో పాటు-గా ఆత్మనిర్భరతతో కూడిన భవిష్యత్‌ను ఏర్పర్చుకునేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిర్మాణాత్మక సహకారం అవసరమని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి లేఖలో పేర్కొన్నారు.

## క్షమాపణలు చెప్పకుంటే కోర్టుకు లాగుతా

(మొదటి పేజీ తరువాయి)

సీఎం క్షమాపణ చెప్పకపోతే పర్యవసానాలు ఎదుర్కోవాల్సి ఉంటుందని కేటీఆర్ హెచ్చరించారు. నాపై ఏదైనా డ్రగ్స్ కేసు నమోదైందా దానితో నాకు సంబంధమున్నట్లు- ఆధారాలున్నాయా దమ్ముంటే బయటపెట్టాలని సీఎంను సవాల్ చేస్తున్నానని అన్నారు. నేరుగా నా ముందు నిలబడే ధైర్యం లేక చిట్‌చాట్లు చేస్తున్నారు. ఇలా వ్యక్తిత్వ హననానికి పాల్పడటం సీఎంకు కొత్తకాదు. రేవంత్‌రెడ్డి.. మిమ్మల్ని కోర్టుకు లాగుతా. తప్పుడు ఆరోపణలకు మూల్యం చెల్లించుకోక తప్పదు. కేటీ-ఆర్‌పై సీఎం చేసిన వ్యాఖ్యలను మాజీ మంత్రి హరీశ్‌రావు ఖండించారు. బనకచర్లపై సీఎం అడ్డంగా దొరికారని.. చిట్‌చాట్ పేరుతో తప్పును కప్పిపుచ్చు కునేందుకు యత్నించారని ఆరోపించారు. బనకచర్లపై తాను చేసిన సవాల్‌ను సీఎం రేవంత్ స్వీకరించలేదన్నారు. ఈ అంశంలో ఏపీకి వత్తాసు పలకడాన్ని తప్పుపడుతున్నట్లు- హరీశ్ చెప్పారు.

# బిసి ఆర్డినెన్స్ ఆమోదయోగ్యమే

(మొదటి పేజి తరువాయి)

అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తునట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితువు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధించిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.

# హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు

**తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ సంచలన ఆరోపణలు**

**హెచ్‌సీఏలో అక్రమాల వెనుక బీఆర్ఎస్ నేతలు ఉన్నారన్న టీసీఏ**

**ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు ఫిర్యాదు**


**హైదరాబాద్,జూలై17(తెలుగు - వెలుగు):**మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆ పార్టీ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ (టీసీఏ) సంచలన ఆరోపణలు చేసింది. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్‌సీఏ)లో అక్రమాల వెనుక వీరి హస్తముందని ఆరోపించింది. ఈ మేరకు సీఐడీ డీజీ చారుసిన్హాకు తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, కార్యదర్శి గురువారెడ్డి ఫిర్యాదు చేశారు.హెచ్‌సీఏ అక్రమాల్లో మరికొందరి పాత్ర ఉందని వారు ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. విచారణ జరిపి జాన్ మనోజ్, విజయానంద్, పురుషోత్తం అగర్వాల్, సురేందర్ అగర్వాల్, వంకా ప్రతాప్‌లపై కూడా చర్యలు తీసుకోవాలని కోరారు.బీఆర్ఎస్ హయాంలో పెద్దల అండదండలతో జగన్‌మోహన్ రావు హెచ్‌సీఏ ప్రెసిడెంట్ అయ్యారని ఫిర్యాదులో పేర్కొన్నారు. క్రికెట్‌కు సంబంధం లేని రాజకీయ నేతల ప్రమేయంపై విచారణ చేయాలని సీఐడీని టీసీఏ అధికారులు కోరారు.హెచ్‌సీఏ అక్రమాల వ్యవహారంపై సీఐడీతో పాటు ఈడీకి కూడా తెలంగాణ క్రికెట్ అసోసియేషన్ ఫిర్యాదు చేసింది. మనీలాండరింగ్ కోణం ఉందని విచారణ జరపాలని టీసీఏ ఫిర్యాదులో తెలిపింది. ఇప్పటికే హెచ్‌సీఏ అక్రమాలపై పూర్తి వివరాలు అందజేయాలని సీఐడీనీ ఈడీ కోరింది.

# నాటో ద్వంద్వ ప్రమాణాలు

(మొదటి పేజి తరువాయి)

రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్‌తో శాంతి చర్చలను సీరియస్‌గా తీసుకోకపోతే ఈ ఆంక్షలు విధిస్తామని ఆయన తెలిపారు. ఈ హెచ్చరికలు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల రష్యాతో వాణిజ్యం కొనసాగించే దేశాలపై కఠిన సుంకాలు విధిస్తామని చేసిన వ్యాఖ్యలకు అనుగు ణంగా ఉన్నాయి.భారత్, రష్యా నుంచి డిస్కౌంట్ ధరలకు చమురు కొనుగోలు చేస్తూ, దేశీయ ద్రవ్యోల్బణాన్ని నియంత్రణలో ఉంచడంతో పాటు, ఆర్థిక వృద్ధిని నిలకడగా కొనసాగిస్తోంది. భారత్ 80 శాతం చమురు మరియు 50 శాతం సహజవాయువు దిగుమతులపై ఆధారపడుతుంది. ఈ నేపథ్యంలో, భారత్‌కు ఇంధన భద్రత కీలకం. అయితే, నాటో సభ్య దేశాలైన టర్కీ, హంగరీ, స్లోవాకియా వంటి దేశాలు కూడా రష్యా నుంచి ఇంధన దిగుమతులు చేస్తున్నాయని, వీటిపై నాటో మౌనంగా ఉంటోందని భారత్ గుర్తు చేసింది. ఈ ద్వంద్వ ప్రమాణాలపై జైస్వాల్ ప్రత్యేకంగా హెచ్చరించారు. కేంద్ర ఇంధన మంత్రి హర్దీప్ సింగ్ పురీ గతంలో, రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడం వల్ల ప్రపంచ చమురు ధరలు స్థిరంగా ఉన్నాయని, లేకపోతే బ్యారెల్‌కు 120-130 డాలర్లకు చేరేవని వెల్లడించారు. ఈ సందర్భంగా, భారత్ తన ఇంధన వనరుల విషయంలో జాతీయ ప్రయోజనాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటుందని స్పష్టం చేసింది


# సచివాలయ పోచమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు



**హైదరాబాద్,జూలై17(తెలుగు - వెలుగు):** డా అంబేద్కర్ తెలంగాణ సచివాల యంలో బోనాల ఉత్సవాలు ఘనంగా జరిగాయి. తెలంగాణ సచివాలయ ఉద్యోగుల సంఘం, నల్ల పోచమ్మ దేవస్థానం ఆలయ కమిటీ- ఆధ్వర్య ంలో ఉత్సవ ఊరేగింపు, బోనాల సమర్పణ తదితర కార్యక్ర మాలు నిర్వహించారు. సచివాల యం సమీపంలో ఉన్న నల్ల పోచమ్మ దేవాలయంలో పలువురు సచివాలయ అధికారులు, సచివాలయ సిబ్బంది పూజలు నిర్వహించారు. సచివా లయం ప్రాంగణం నార్త్ గేట్ నుండి ప్రారంభమైన ఉత్సవాల ఊరేగింపు బాహుబలి గేట్, సౌత్ గేట్ ద్వారా పోచమ్మ దేవాలయం వరకు కొన సాగింది. ఈ ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శ నలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. తెలంగాణ సెక్రటేరియట్ ఎంప్లాయీస్ అసోస ియేషన్ అధ్యక్షులు గిరి శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యక్షులు నవీన్ కుమార్, లావణ్య లత, జనరల్ సెక్రటరీ ప్రేమ్, అదనపు కార్యదర్శి రాము భూక్య, ఆలయ కమిటీ- అధ్యక్షులు శ్రీనివాస రావు తదితరులు హాజరయ్యారు.



# ఫోన్ ట్యాపింగ్ కేసులో నోటీసులు..



**హైదరాబాద్,జూలై17(తెలుగు - వెలుగు):** మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన పాపాల కారణంగానే ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ (ప్రత్యేక దర్యాప్తు బృందం) నుంచి తనకు నోటీసులు వచ్చాయని కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. 24న ఫోన్ ట్యాపింగ్ కేసులో వాంగ్మూలం ఇవ్వాలంటూ జూబ్లీహిల్స్ ఏసీపీ ఆయనకు లేఖ రాశారు. స్టేట్‌మెంట్ ఇవ్వడానికి హైదరాబాద్‌లోని లేక్ వ్యూ అతిథి గృహానికి రావాలని సూచించారు. ఈ లేఖపై బండి సంజయ్ స్పందిస్తూ, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో పోలీసుల నుంచి తనకు నోటీసులు వచ్చినట్లు తెలిపారు. తనతో పాటు తన కుటుంబం, సిబ్బంది ఫోన్లను కూడా ట్యాప్ చేశారని ఆరోపించారు. పడక గదిలో దంపతుల మాటలను కూడా ట్యాప్ చేసి జీవితాలను నాశనం చేశారని మండిపడ్డారు. తనకు తెలిసిన, తన వద్ద ఉన్న సమాచారాన్ని పోలీసులకు తెలియజేస్తానని ఆయన అన్నారు.



గుమ్మడిదలలో మెదక్ జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకట స్వామిని గుమ్మడిదల కేంద్రంలో మున్సిపాలిటీ నాయకులు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పుట్ట నర్సింగ్ రావు గారు మరియు సీనియర్ నాయకులు నాగేందర్ గౌడ్, జయశంకర్ గౌడ్, మద్ది వీరారెడ్డి, గోవర్ధన్ గౌడ్, తులసీదాస్ గార్లు తదితర నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

## లోపలి కోట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపు



**సదాశివపేట జూలై 17 తెలుగు వెలుగు ప్రతినిధి** లోపలి కోట పద్మశాలి సంఘం అధ్యక్షులు మునిపల్లి రామకృష్ణ ఆధ్వర్యంలో అమ్మవారికి బోనాలు ఊరేగింపు నిర్వహించారు. మహిళలు బోనాలకు పూజలు నిర్వహించిన అనంతరం బోనాలను ఊరేగింపుగా గాంధీ చౌక్ మీదుగా దుర్గమ్మ మందిరం వరకు నిర్వహించారు. అనంతరం దుర్గమ్మ మందిరంలో అమ్మవారికి పూజలు నిర్వహించి నైవేద్యాల సమర్పించి మొక్కలు తెచ్చుకోవడం జరిగింది. పద్మశాలి పట్టణ అధ్యక్షులు మునిపల్లి విశ్వనాథం, గడిల గణేశం, పోల మనోహర్, గోనె శంకర్, మద్దెల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో ఆషాడ జాతర బోనాల జాతర...

### - మహోత్సవంలో పాల్గొన్న జనసేన నాయకులు ప్రేమ కుమార్...




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గ పరిధిలోని సంగీత్ నగర్ శ్రీ శ్రీ శ్రీ నల్లపోచమ్మ తల్లి దేవాలయ ధర్మకర్త కొమ్ము సత్తయ, అధ్యక్షుడు కొమ్ము రాజ ఆహ్వానం మేరకు జనసేన పార్టీ కూకట్పల్లి నియోజకవర్గం ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ బోనాల జాతర సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజలలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ బోనాల జాతరలో జనసేన నాయకులు కొల్లా శంకర్ , పోలెబోయిన శ్రీనివాస్ ,పులగం సుబ్బు మరియు దేవాలయ కమిటీ సభ్యులు శంకర్ రెడ్డి , డి .రాజు, ఎం .చంద్రకాంత్ , ఎం . కృష్ణయ్య ,శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

## కూకట్పల్లిలో ఘనంగా ఆషాడ మాస బోనాల వేడుకలు...

### బోనాల వేడుకల్లో పాల్గొన్న టిపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్

**వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గం లోని పలు డివిజన్లో గురువారం జరిగిన బోనాల ఉత్సవాలకు నియోజకవర్గం కాంగ్రెస్ నాయకులతో కలిసి టి పి సి సి ఉపాధ్యక్షులు, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టి ఇంచార్జ్ బండి రమేష్ పాల్గొని ప్రత్యేక పూజలు చేసారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్షులు, టెంపుల్ కమిటీ చైర్మన్ లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, డివిజన్ ప్రెసిడెంట్, మహిళ నాయకురాలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## నిజాయితీ రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం స్వర్గీయ"సత్తి వీర్రెడ్డి"



**తెలుగు - వెలుగు,తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** నిజాయితీతో కూడిన రాజకీయానికి నిలువెత్తు నిదర్శనం,తన రాజకీయ పోరాటంలో ప్రత్యర్థులకు ఏనాడు వెన్నుచూపని ధీరుడు దివంగత నేత సత్తి వీర్రెడ్డి అని పలువురు కొనియాడారు.గురువారంరామవరంలో నీటి వినియోగదారుల సంఘం మాజీ అధ్యక్షులు,సిడిసి మాజీ చైర్మన్, సీనియర్ వైఎస్ఆర్సిపి నేత స్వర్గీయ సత్తి వీర్రెడ్డి జయంతిని అభిమానులు,ఆయన కుటుంబ సభ్యులు వైయస్సార్సిపి నాయకులు కార్యకర్తలు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్వర్గీయ సత్తి వీర్రెడ్డి కాంస్యవిగ్రహానికి ఆయన కుమారులు విశాఖపట్నం గౌతమి సంస్థ అధినేత సత్తి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సంయుక్త కార్యదర్శి,ప్రముఖ న్యాయవాది సత్తి సుబ్బిరెడ్డి, ఇంకా పలువురు పూలమాలువేసి నివాళులర్పించారు. అనంతరం వక్తలు మాట్లాడుతూ స్వర్గీయ సత్తి వీర్రెడ్డి ఆంధ్ర ప్రాంత రాజకీయ రంగంలోపేరొందిన స్వర్గీయ రాయవరం మునుసుబు శిష్యునిగా రాజకీయ రంగ ప్రవేశం చేసి తనదైన శైలిలో రాజకీయాలలో ఎదిగారని, నీతి నిజాయితీలకు మారుపేరుగా రాజకీయాలలో పదవులు ముఖ్యం కాదు ఇచ్చిన మాట ముఖ్యమని భావించి, పోరాటంలో వెన్ను చూపని విలువలతో కూడిన రాజకీయం నడిపిన వ్యక్తి అని పేర్కొన్నారు.పట్టుదలతో కూడిన రాజకీయం నడిపి పొలమూరు నీటి సంఘం అధ్యక్షులుగా ఆయన, భార్య సత్తి వెంకాయమ్మ రామవరం గ్రామ సర్పంచ్ గా సాధించిన సంచలన విజయాలు ఎప్పటికీ చిరస్థాయిగా నిలిచిపోతాయని వక్తలు కొనియాడారు. పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి,పలువురు వై ఎస్ఆర్సిపి నాయకులు,కార్యకర్తలు పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కి పూలమాలవేసి జై భీమ్ నినాదాలు



ఈరోజు ఉమ్మడి మెదక్ జిల్లా పర్యటనలో భాగంగా కార్మిక మరియు గనుల శాఖ మంత్రివర్యులు గడ్డం వివేక వెంకటస్వామి గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారికి పూలమాలవేసి జై భీమ్ నినాదాలు చేయడం జరిగింది మరియు గుమ్మడిదల లో మండలంలో అనేక పరిశ్రమలు ఉన్నాయి కాబట్టి ESI హాస్పిటల్ పర్మనెంట్ బిల్డింగ్ మరియు ఫైర్ స్టేషన్ కేటాయించవలసిందిగా మంత్రి గారిని మండల నాయకులు కోరడం జరిగింది మంత్రిగారు సానుకూలంగా స్పందించి అధికారులతో మాట్లాడతానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పుట్ట నర్సింగరావు మాజీ ఎంపీటీసీలు సురభి నాగేందర్ గౌడ్ గోవర్ధన్ గౌడ్, వీరారెడ్డి మాజీ సర్పంచ్ లు తులసీదాస్, జయశంకర్ గౌడ్ మైనారిటీ సంఘం మండల అధ్యక్షులు అస్గర్ నాయకులు ఇప్ప రాంరెడ్డి మ్యాకల యాదగిరి శంకర్ గడ్డం యాదగిరి ప్రదీప్ రెడ్డి చంద్రారెడ్డి మహిపాల్ రెడ్డి కుమార్ గౌడ్ రాహుల్ యాదవ్ కుమ్మరి వెంకటేష్ వినోద్ దళిత సంఘం నాయకులు తుడుం శ్రీనివాస్ అన్నారం బిక్షపతి నీరుడి రమేష్ తేలు నరసింహులుమల్లెపల్లి ప్రకాష్ తదితరులు పాల్గొనడం జరిగింది

## స్థానిక సంస్థల ఎన్నికల్లో యూత్ కాంగ్రెస్‌కు 25శాతం రిజర్వేషన్ కల్పించేందుకు కృషి చెయ్యాలి

### ● యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు పట్లోళ్ళ.నాగిరెడ్డి



**జహీరాబాద్ తెలుగు వెలుగు ప్రతినిధి జూలై 17 :** పట్టణంలోని అల్గోల్ రోడ్డు కూడలిలోని స్థానిక కార్యాలయంలో గురువారం రోజున యూత్ కాంగ్రెస్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికీ అధ్యక్షత అసెంబ్లీ అధ్యక్షుడు పట్లోళ్ళ.నాగిరెడ్డి ఆధ్వర్యంలో జరిగింది.వారు మాట్లాడుతూ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేస్తున్న యూత్ కాంగ్రెస్ కు త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో 25శాతం రిజర్వేషన్ కల్పించేలా అధిస్ఠానం కృషి చెయ్యాలని యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షుడు పి.నాగిరెడ్డి అన్నారు.యువతకు యూత్ కాంగ్రెస్ బలమైన మద్దతుగా నిలుస్తుందని చెప్పారు. ప్రజల సమస్యలపై పోరాడే ధైర్యం,సమాజానికి సేవ చేయాలనే తపన యూత్ కాంగ్రెస్ లోని ప్రతి కార్యకర్తకు ఉండాలని సూచించారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు కావడంలో యూత్ కాంగ్రెస్,NSUI పాత్ర మరువలేనిదని చెప్పారు.బిఆర్ఎస్,బిజెపి పార్టీలపై గత పది సంవత్సరాలుగా యూత్ కాంగ్రెస్, NSUI నిర్వహించిన పోరాటాల స్ఫూర్తితో నేడు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలను క్షేత్ర స్థాయిలో తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు.ప్రస్తుతం ఉన్న సాంకేతికను అందిపుచ్చుకోని ప్రభుత్వం చేపడుతున్న మంచిపనులను సామాజీక మాధ్యమాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.స్థానిక సంస్థల్లో ప్రతి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి భారీ మెజార్టీతో విజయం సాధించేలా యువజన కాంగ్రెస్,NSUI పూర్తి బాధ్యత తీసుకోవాలన్నారు. యువజన కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికి తగిన సమయంలో తప్పకుండా గుర్తింపు లభిస్తుందన్నారు.ఈకార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి,జిల్లా ఉపాధ్యక్షుడు నరేష్ బబ్లూ,జిల్లా ప్రధాన కార్యదర్శులు జగదీశ్వర్ రెడ్డి,గోవర్ధన్ రెడ్డి,జహీరాబాద్ అసెంబ్లీ NSUI అధ్యక్షుడు విష్ణు,జహీరాబాద్ నియోజకవర్గ అన్ని మండలాల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జి.కిరణ్ కుమార్ గౌడ్,సుభాష్ యాదవ్,సునీల్,రాఘవేంద్ర ముదిరాజ్ మరియు సీనియర్ యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లా.ప్రతాప్ రెడ్డి,రాజు నాయక్,నందకిశోర్,మాణిక్,తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ తపాలా ఉద్యోగుల రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా వై కామేశ్వరి




**తెలుగు - వెలుగు, తూ గో జిల్లా బ్యూరో (అనపర్తి):**గ్రామీణ తపాలా ఉద్యోగుల మహిళా విభాగం రాష్ట్ర కన్వీనర్ గా అనపర్తి మండలం దుప్పలపూడి బ్రాంచ్ పోస్ట్ మాస్టర్ వై.కామేశ్వరి ఎన్నికయ్యారు. రెండు రోజులపాటు నంద్యాలలో జరిగిన గ్రామీణ తపాలా ఉద్యోగుల సదస్సులో ఆమె ఎన్నికయ్యారు.ఏపి సర్కిల్ రాష్ట్ర 14 వ ద్వైవార్షిక సమావేశంలో మొట్టమొదటి సారిగా రాష్ట్ర మహిళా కార్యవర్గ సభ్యులను సభా హర్షద్వానాల మధ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామేశ్వరి గత దశాబ్ద కాలంగా పోస్టల్ యూనియన్ లో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో చురుకుగా పాల్గొంటున్నారు జిడిఎస్ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తమ వంతుగా నిరంతరం కృషి చేస్తున్నారు మహిళా ఉద్యోగులకు ఎక్కడ అన్యాయం జరిగినా అక్కడకు వెళ్లి వారి సమస్యలను పరిష్కరించడం జరుగుతుంది రాష్ట్ర కన్వీనర్ గా కామేశ్వరి ఎంపిక పట్ల పలువురు తమ శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగులంతా అభినందనలు తెలియజేశారు.

## మానవతను చాటుకున్న ఆనంద్ కృష్ణారెడ్డి



సాటి మనిషి ప్రాణాపాయ స్థితిలో, ఆపదలో ఉన్నప్పుడు సహాయం అందించడమే మానవత్వం. అందుకు నిదర్శనంగా గురువారం జరిగిన ఒక సంఘటన గురించి చెప్పుకోవడం అతిశయోక్తి కాదేమో అనిపిస్తుంది. బొల్లారం మున్సిపల్ పరిధిలోని హనుమాన్ మందిరం నుండి హార్టెక్స్ రబ్బరు పరిశ్రమలో విధులు నిర్వహించేందుకు వెళ్తున్న ఓ కార్మికుడు లలన్ రోడ్డు ప్రమాదానికి గురైయ్యాడు. సైకిల్ పై ప్రయాణిస్తున్న అతడిని రాపిడో వాహనం ఢీకొంది. దాంతో అతను తీవ్రంగా గాయపడ్డాడు. ఇది గమనించిన స్థానికులు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి కి సమాచారం అందించారు. దీంతో అక్కడకు చేరుకున్న ఆనంద్ కృష్ణారెడ్డి తీవ్ర రక్త గాయాలతో ఉన్న అతడిని తన వాహనంలో తీసుకుని హుటాహుటిన ఆసుపత్రికి తరలించి చికిత్స అందించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆపదలో ఉన్న వారికి సాయం అందించడం పట్ల పలువురు ఆనంద్ కృష్ణారెడ్డి సేవలను అభినందించారు.

## దశదినకర్మ కార్యక్రమం



కీర్తిశేషులు మారబోయిన సంపత్ యాదవ్ దశదినకర్మలో పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ శ్రద్ధాంజలి తెలియజేశారు కీర్తిశేషులు మారబోయిన సంపత్ యాదవ్ దశదిన కర్మ కార్యక్రమానికి మారబోయిన రవి యాదవ్ మారబోయిన రాజు యాదవ్ ఆహ్వానం మేరకు శ్రీ బేరి రామచంద్ర యాదవ్ తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు మరియు బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు ఆర్కే సాయన్న ముదిరాజ్ హాజరై ఘనంగా నివాళులర్పించారు.మసీద్ బండ కొండాపూర్ మారబోయిన సంపత్ యాదవ్ ఆకస్మిక మరణం చిన్న వయస్సు లోనే కీర్తిశేషులు కావడం బాధాకరం. బేరి రామచంద్ర యాదవ్ ఆర్కే సాయన్న ముదిరాజ్ ఈ కార్యక్రమంలో పాల్గొని చిత్రపటానికి పూలతో నివాళులర్పించి సంపత్ యాదవ్ గారి ఆత్మకు శాంతి కలగాలని భగవంతుడు ఆయన ఆత్మకు శాంతి కలిగించాలని కోరుతూ ఆయన నివసించిన రోజుల్లో చేసిన మంచి పనులను జ్ఞాపకం తెచ్చుకుంటే నివాళు లర్పించడం జరిగింది. మారబోయిన సదానంద్ యాదవ్ సంపత్ యాదవ్ రాజు యాదవ్ రవి యాదవ్ అందరూ అభిమానులు మారబోయిన బంధుమిత్ర వర్గం పాల్గొని దశదినకర్మ కార్యక్రమం మారబోయిన సదానంద్ యాదవ్, సందీప్ యాదవ్, మారబోయిన కుటుంబ సభ్యులు బంధుమిత్రులు మరియు ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొని శ్రద్ధాంజలి తెలిపారు

## భవిత ఆధ్వర్యంలో ఘనంగా బోనాల సంబరాలు





**సదాశివపేట జూలై 17 తెలుగు వెలుగు ప్రతినిధి:** బోనాల పండుగను పురస్కరించుకొని స్థానిక సదాశివపేట భవిత జూనియర్ కళాశాలలో గురువారం నాడు ఘనంగా బోనాల సంబరాలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ ప్రిన్సిపాల్ బాలరాజు మాట్లాడుతూ బోనాల పండుగ అనేది తెలంగాణ సంస్కృతికి సూచిక అని ఈ పండుగ వల్ల విద్యార్థులలో తెలంగాణ సంస్కృతి ఆచారాలను తెలుసుకోవడానికి అవకాశం ఉంటుందని అందుకే ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా బోనాల సంబరాలను నిర్వహిస్తున్నాం అలాగే భవిత కళాశాల నుండి పురవీధుల గుండా దుర్గా భవాని మాతకు బోనాలను సమర్పించుకోవడం జరిగింది పోతురాజుల విన్యాసాలు విద్యార్థుల ఆటపాటలతో సంతోషంగా ఈ ఉత్సవాన్ని జరుపుకోవడం జరిగినది అని ఇది మన తెలంగాణ ఆచారమని పేర్కొన్నాడు ఈ కార్యక్రమంలో భవిత కళాశాల డైరెక్టర్ మధుకర్ రెడ్డి రాజు శ్రీ సాధన డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ శ్రీరంగం రవి అధ్యాపకులు మల్లేశం వీరన్న చారి గోపాల్ నీలోపత్తురెడ్డి కృష్ణ సుజాత సంతోషి విజయలక్ష్మి ఉమారాణి తేజస్విని మరియు కళాశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం



# ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన సేవలు అందించాలి

● మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన కలెక్టర్ ● ప్రభుత్వ ఆసుపత్రులలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య






**సంగారెడ్డి జిల్లా జూలై 17 తెలుగు వెలుగు ప్రతినిధి:** గురువారం మునిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ప్రావిణ్య ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆస్పత్రిలో ని రోగులకు అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. ప్రతి ఒక్క రోగికి మెరుగైన వైద్యసేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో వ్యాక్సినేషన్ను, జ్వరంసర్వేనుపరిశీలించి ,మెడికల్ స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు . అనంతరం మునిపల్లి తాసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు . ఈ సందర్భంగా మండలంలో భూభారతి ప్రోగ్రెస్ ,కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ప్రోగ్రెస్ పై మునిపల్లి తాసిల్దార్, ఎంపీడీవోలతో సమీక్ష నిర్వహించారు .ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ ... భూభారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తులను పరిశీలించి క్షేత్ర స్థాయిలో విచారణ చేసి, ధ్రువీకరణ పూర్తి చేసి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు వేగవంతం చేయాలని వారికిసూచించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయం ఆవరణలలో మొక్కలు నాటారు. హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలని నాటిన ప్రతి మొక్కను సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా కలెక్టర్ అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ ఆశా జ్యోతి , సంబంధితశాఖల అధికారులు వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

# తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకలు బోనాల వేడుకలు...

● టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం...



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతికలుగా బోనాల పండుగ నిలుస్తుందని అలాగే అమ్మవార్ల ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలనీ టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం పేర్కొన్నారు.ఆషాడమాస బోనాల ఉత్సవాలు పురస్కరించుకొని మూసాపేట్ లోని శ్రీశ్రీశ్రీ నల్లపోచమ్మ, పోచమ్మ తల్లి, రేణుక ఎల్లమ్మ తల్లి దేవస్థానం కమిటీల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిగాహాజరైన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం, ఆలయ చైర్మన్ ఆర్కె ఎల్లేష్ యాదవ్ లు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ గ్రామా దేవతలకు బోనాలు సమర్పించడం దేశంలోనే మనదైన ప్రత్యేకత అని అన్నారు. బోనాలు సమర్పించి అమ్మవారి ఆశీస్సులు పొందడం వందల ఏండ్ల నుండి వస్తున్న సంస్కృతిక సంప్రదాయ పరంపర భవిష్యత్తు తరాలకు అందించాల్సిన బాధ్యత మన అందరిపైనా ఉందని అన్నారు. అమ్మవారి చల్లని దీవెనలతో రాష్టంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పంటలు బాగా పండాలని, ప్రజలు సంతోషంగా ఉండాలని అమ్మవారిని కోరనన్నారు. ఈ కార్యక్రమంలో బాలాజీనగర్ డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ పుత్, గాజుల మహేష్ గౌడ్, డివిజన్ మహిళా అధ్యక్షురాలు జోజోమ్మ, ఐఎన్ టియూసి అధ్యక్షులు నరసింహ యాదవ్, తూము మనోజ్, తూము శైలేష్, రాము, టీంకు, తోట రాజు, సప్పిడి భాస్కర్, మల్లేష్ యాదవ్, సప్పిడి వినీత్, కర్రేమ్మ, సప్పిడి జగన్, వినోద్, సంతోష్, అఖిలేష్, శ్రీను పాల్గొన్నారు.

# కెపిహెచ్బి కాలనీలు మాల్‌లో చిన్నారుల కోసం రోబోటిక్ విన్యాసాలు...

● నేటి నుండి 21 వరకు ప్రదర్శన



**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కెపిహెచ్బి కాలనీలోని లులు మాల్ లో రోబోటిక్ విన్యాసాలు ప్రారంభమయ్యాయి. లులు రోబోవర్స్-2025 పేరిట నిర్వహిస్తున్న ఈ విన్యాసాలు ఈ నెల 17 నుండి ప్రారంభమై 21వ తేదీ వరకు 5 రోజుల పాటు జరుగుతుందని రీజినల్ డైరెక్టర్ అబ్దుల్ ఖాదీర్ షేక్ అన్నారు. ఈ ప్రదర్శనలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్స్ ఎక్స్ పీరియెన్స్ జోన్, వర్చువల్ రియాలిటీ, హోలోగ్రామ్ డిస్ ప్లే, 3డీ ప్రింటింగ్ ల్యాబ్, హ్యూమనాయిడ్ రోబో, ఇంటరాక్టివ్ ఫ్లోర్ టైల్స్ తదితర యాక్టివిటీస్ అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. మాల్ కి వచ్చే సందర్శకులు వీటన్నింటిని ఉచితంగా ఎక్స్ పీరియెన్స్ చేయవచ్చని రీజినల్ మేనేజర్ మహ్మద్ షరీఫ్, మాల్ మేనేజర్ ఎడిల్ అరసన్ లు పేర్కొన్నారు. చిన్నపిల్లలకు ఈ యాక్టివిటీస్ బాగా ఉపయోగపడతాయని చెప్పారు. పాఠశాలల తరఫున సైతం విద్యార్థులను తీసుకురావచ్చని వివరించారు.ఐపీఎల్ సమయంలో బాగా ఫేమస్ అయిన రోబోట్ డాగ్ "చంపక్" సైతం అందుబాటులో ఉందని అచ్చం జంతువులా నాలుగు కాళ్లలో ఉండే ఈ రోబో ప్రత్యేక ఆకర్షణగా నిలవనుందనీ చెప్పారు. మాల్ కి వచ్చే సందర్శకులు చంపక్ రోబోట్ తో ఫొటోలు, వీడియోలు తీసుకుంటూ ఆనందిస్తున్నారనీ తెలియజేశారు.

# అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలతో న్యాయ అవగాహన సదస్సు






**సంగారెడ్డి జిల్లా జూలై 17 తెలుగు వెలుగు ప్రతినిధి:** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ హైదరాబాద్ వారి ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి సుచనలతో జిల్లా న్యాయ సేవ్వాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య జహీరాబాద్ నందు అంగన్‌వాడీటీచర్లు,ఆయాలతో న్యాయ అవగాహన సదస్సు నిర్వహించడం జరిగింది.ఈ సదస్సు నందు న్యాయమూర్తి మాట్లాడుతూ ఫోక్సో చట్టం, గృహహింస చట్టం, వరకట్న చట్టం మరియు న్యాయ చట్టాల మీద ప్రత్యేక అవగాహన కల్పించారు, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితంగా పరిష్కరించే విధంగా కృషి చేయాలన్నారు. బాధితులకు ఎటువంటి న్యాయ సహాయం కోరినచో వారికి ఉచితంగా సలహాలు పొందుటకు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ నందు సందర్శించిపరిష్కరించుకోగలరని అన్నారు. న్యాయ సేవలు పొందేందుకుఉచితంగాన్యాయవాదిని నియమిస్తామని బాధితులకు తెలియపరిచారు.ఈ న్యాయ అవగాహన సదస్సు నందు జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య , డి డబ్ల్యూ ఓ లలిత కుమారి, సిడిపిఓలు, అంగన్వాడీ టీచర్లు మరియు ఆయాలతో, సిబ్బంది పాల్గొన్నారు.

# షాద్ నగర్ కాంగ్రెస్ నేత చిలకమర్రి రవీందర్ రెడ్డిపై హత్యా యత్నం..!

● బ్లేడుతో గొంతు కోసిన ధ్యాప శివ కృష్ణారెడ్డి ● సత్యం రెడ్డికి గాయాలు ● చిలకమర్రి గ్రామంలో బోనాల సందర్భంగా అలజడి ● గ్రామంలో చెలరేగిన ఉత్కంఠ ● రవీందర్ రెడ్డిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలింపు




రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజక వర్గం ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రవీందర్ రెడ్డిపై హత్యాయత్నం జరిగింది. ఆషాడ బోనాల సందర్భంగా చిలకమర్రి గ్రామంలో జరుగుతున్న వేడుకల్లో పాల్గొన్న కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి పై అదే గ్రామానికి చెందిన ధ్యాప శివ కృష్ణారెడ్డి అలియాస్ కోటి బ్లేడుతో గొంతు కోశాడు. బోనాల వేడుకల్లో అందరూ చేరుకొని చూసుకునే లోపే రవీందర్ రెడ్డి గొంతు కోయబడి ఉంది. పక్కనే ఉన్నసత్యం రెడ్డి ఆపడానికి ప్రయత్నించగా అతనిపై కూడా తడి చేయడంతో చేతికి స్వల్ప గాయాలు అయ్యాయి.రవీందర్ రెడ్డికి రక్తం కారుతుండడంతో గ్రామస్తులు వెంటనే అతని పట్టణంలోని గాయత్రి ప్రైవేట్ హాస్పటల్ కు తరలించారు. ప్రాథమిక వైద్యం ఆసుపత్రిలో అందించిన అనంతరం పెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు తరలించారు. మరికాసేపట్లో పూర్తి వివరాలు

# కూకట్పల్లి నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభం...

- దివంగత నేత మాధవరం సుదర్శన్ రావు జ్ఞాపకార్థం సింహద్వారం ఏర్పాటు..




**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గం సంగీత్ నగర్ లోని శ్రీ శ్రీ నల్ల పోచమ్మ దేవి ఆలయం వద్ద దివంగత నేత మాధవరం సుదర్శన్ రావు జ్ఞాపకార్థం సింహ ద్వారం నిర్మించారు. గురువారం సుదర్శన్ రావు కుమారుడు మాధవరం అభిలాష్ రావు పాల్గొని నల్లపోచమ్మ దేవాలయం సింహ ద్వారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త కొమ్ము సత్తయ్య, ఆలయ అధ్యక్షులు కొమ్ము రాజు, రాజ్ కుమార్, శివశంకర్, చావ రవి, దేవేందర్, నారాయణ, చందు కిష్టయ్య, గోవిందు, శంకర్ రెడ్డి ఆలయ కమిటీ సభ్యులు, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

# గుడుంబా పట్టివేత

**గొల్లపల్లి (తెలుగు వెలుగు ):** జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం వెనుగుమట్ల గ్రామానికి చెందిన పొన్నం రాధా సత్తయ్య ఇంటిలో 6 లీటర్ల ప్రభుత్వం నిషేధించిన గుడుంబా ను అమ్ముతుండగా గొల్లపల్లి ఎస్సై ఎం కృష్ణ సాగర్ రెడ్డి మరియు పోలీస్ సిబ్బంది పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది

# అశ్వారావుపేట సుందరీకరణకు కృషి







● అశ్వారావుపేటలో మంత్రి పొంగులేటి మార్నింగ్ వాక్ ● డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్ పనుల పరిశీలన

**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, భద్రాచలం ఐటీడీఏ పీవో బి రాహుల్‌లతో కలిసి అశ్వారావుపేట మున్సిపాలిటీ పరిధిలో మార్నింగ్ వాక్ చేశారు. ఈ సందర్భంగా ఇటీవల మున్సిపాలిటీగా ప్రకటించబడిన అశ్వారావుపేటలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన ప్రత్యక్షంగా పరిశీలించారు. రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ పట్టణ సుందరీకరణ, పరిసరాల పరిశుభ్రత, తాగునీటి సరఫరా వంటి అంశాలపై స్థానిక ప్రజలతో మాట్లాడి వారి సమస్యలు వారి అవసరాలను తెలుసుకున్నారు. అధికారులతో చర్చిస్తూ పనుల నాణ్యతపై కచ్చితమైన పర్యవేక్షణ ఉండాలని ప్రజల అవసరాలకు తగిన విధంగా ప్రణాళికలు రూపొందించాలని సూచనలు చేశారు. అభివృద్ధి పనుల వేగం పెంచాలని మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడమే లక్ష్యంగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు స్థానిక ప్రజాప్రతినిధులు వ్యాపారస్థులు తదితరులు పాల్గొన్నారు.


తెలంగాణ
తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం
శుక్రవారం,
18 జులై 2025




# అవినీతికి అంతం ఎన్నడూ...! !



- అవినీతి అధికారుల ఫోటోలు
- ట్యాంక్బండ్పై ప్రదర్శించాలి మండిపడ్డ న్యాయస్థానం
- అక్రమ నిర్మాణాలపై హైకోర్టు తీవ్ర వ్యాఖ్యలు
- అధికారుల నిర్లక్ష్యంపై సీరియస్ అయ్యిన న్యాయమూర్తి
- ట్యాంక్ బండ్పై ఫోటోల ప్రదర్శన చేయాలని ఆదేశం
- కమిషనర్ నిర్లక్ష్యంతోనే పెరిగిపోతున్న అవినీతి అధికారులు
- అవినీతికి పాల్పడుతున్న అధికారులపై చర్యలు ఎక్కడ...
- ఎన్నిసార్లు చెప్పిన మీరు మారరా ఇంకా




















**హైదరాబాద్ తెలంగాణ తెలుగు వెలుగు ప్రతినిధి:** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో ఏ జిహెచ్ఎంసి సర్కిల్లో చూసిన అక్రమ నిర్మాణాలు పుట్టగొడుగుల్లా వెళ్తున్న నిర్న యాలు ఎక్కడ అని అక్రమ నిర్మాణాలపై అధికారులు తీసుకుంటున్న చర్యల పట్ల తెలంగాణ హైకోర్టు తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ఓ వెక్తి వేసిన పిటిషన్ విచారణ సందర్భంగా అధికారుల నిర్లక్ష్యంపై మండిపడింది... అలాంటి అధికారుల ఫోటోలు ట్యాంక్ బండ్పై ప్రదర్శించాలని కీలక వ్యాఖ్యలు చేసింది. వివాదాస్పద భూమిలో కొందరు అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారని, ఫిర్యాదు చేసినా అధికారులు పట్టించుకోవడం లేదని నగరానికి చెందిన ఓ వ్యక్తి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్ ను హైకోర్టు ధర్మాసనం విచారణ చేపట్టింది. ఇటీవల విచారణలో భాగంగా పిటిషన్ వాదనలు విన్న న్యాయమూర్తి జస్టిస్ విజయసాయి రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి విధితమే. అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోటం ఏందని అధికారులను ప్రశ్నించారు. అటువంటి అధికారుల ఫోటోలను ప్రజలందరూ చూసే విధంగా ట్యాంక్ బండ్పై ప్రదర్శించాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. మాదాపూర్ అయ్యప్ప సొసైటీ, తాం డా, రాఘవేంద్ర కాలనీ ,శ్రీరామ్ నగర్, ప్రభుపాద, గోకుల్ ప్లాట్స్, మియాపూర్ ప్రశాంత్ నగర్ ,బి కే ఎన్క్లేవ్, రెడ్డి కాలనీ' మయూరి నగర్ ,మాతృశ్రీ నగర్, నలగండ్ల, నాగార్జున ఎంక్లేవ్, అక్రమ నిర్మాణాలు తొలగించాలని ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేశామని స్టాండింగ్ కౌన్సిల్ పేర్కొంది. జీహెచ్ఎంసీ అధికారులు మాత్రం టాస్క్ ఫోర్స్ అధికారులకు ఉత్తర్వులు పంపించామని అంటున్నారు. టాస్క్ ఫోర్స్ అధికారులేమో పోలీసుల నుండి భద్రత లేదని, తమకు సహకారం అందడం లేదని చెబుతున్నారు. ఇది శాంతిభద్రతల సమస్య అని పోలీసులు చెబుతున్నారు. ఇలా అందరూ చేతులు దులుపుకుంటే ఎలా. అంటూ హైకోర్టు ధర్మాసనం అధికారులతీరుపై తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. వివిధ శాఖల మధ్య సమన్వయ లోపం, బాధ్యతను ఒకరిపై ఒకరు నెట్టేయడం పట్ల కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వచ్చే వాయిదా లోగా పిటిషనర్ ఇచ్చిన వినతి పత్రంపై ఎలాంటి చర్యలు తీసుకున్నారో చెప్పాలని అధికారులను హైకోర్టు ఆదేశించింది. ఈ ఘటన అక్రమ నిర్మాణాల నియంత్రణలో ప్రభుత్వ యంత్రాంగం ఎదుర్కొంటున్న సవాళ్లను, అధికారుల నిర్లక్ష్యాన్ని మరోసారి స్పష్టం చేసింది. హైకోర్టు వ్యాఖ్యలు అక్రమ నిర్మాణాల విషయం లో అధికారుల్లో జవాబుదారీతనాన్ని పెంచుతాయని ప్రజలు ఆశిస్తున్నారు.**జిహెచ్ఎంసి కమిషనర్, జోనల్ కమిషనర్ల బాధ్యతారాహిత్యం తోనే..**గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో జరుగుతున్న అక్రమ నిర్మాణాలలో టౌన్ ప్లానింగ్ విభాగం నందు సిసిపి, ఏసీపీలు, సెక్షన్ ఆఫీసర్లు, చైన్ మెన్లు భారీగా అవినీతికి పాల్పడడంతో పాట వారికి సహకరిస్తున్న డిప్యూటీ కమిషనర్లు, జోనల్ కమిషనర్లు ఇలా అందరూ అధికారులు ఏకమై అక్రమ నిర్మాణాల వద్ద భారీగా దండుకొని ప్యాకేజీల రూపంలో తీసుకుంటున్న ఆరోపణలు ఉన్నాయి. ట్యాంక్ బండ్ పై మున్సిపల్ అధికారులు అవినీతి అధికారుల కోసం ఒక నోటీసు బోర్డును ఏర్పాటు చేయాలని దానిలో ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై ఆ నోటీసు బోర్డులో అవినీతి అధికారుల ఫోటో లు సంబంధించిన సమాచారం పెట్టే విధంగా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. కిందిస్థాయి సిబ్బంది అధికారులు అవినీతికి పాల్పడితే ఫిర్యాదులు చేసిన జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్ చర్యలు తీసుకోకపోవడం వలన అవినీతి బాగా పెరిగిపోయిందని దీనికి పూర్తి బాధ్యత వహించాల్సింది ఉన్నత అధికారులే అని ప్రజలు పేర్కొంటున్నారు. ఇలా సామాన్య ప్రజలు ఇచ్చిన అనేక ఫిర్యాదుల పై, అక్రమ నిర్మాణాల పై కోర్టులు స్పందిస్తే ఉన్నత అధికారులలో కొంచమైనా మార్పు వస్తుందని ఈ అక్రమ నిర్మాణాలకు పూర్తి బాధ్యత వహించా ల్సింది జోనల్ కమిషనర్లు, జిహెచ్ఎంసి కమిషనర్, సిసిపి అని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అడ్డగోలుగా పిలుస్తున్న అక్రమ భవంతులను తొలగిస్తారా కోర్టు ఆడాలను చిరసావా ఇస్తారా లేక విస్మరిస్తారా వేచి చూడాల్సిందే




తెలంగాణ తెలుగు జాతీయ దినపత్రిక
తెలుగు-వెలుగు
ప్రతిక్షణం ప్రజల పక్షం


# జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతర పోరాటం !

- రాష్ట్ర ఉపాధ్యక్షుడు పైసల్
- ఇంటి స్థలాల కోసం త్వరలో ఉద్యమం !
- జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి

**సంగారెడ్డి జిల్లా జూలై 17 తెలుగు వెలుగు ప్రతినిధి:** జర్నలిస్టుల హక్కులను సాధించేందుకు నిరంతరం పోరాడే సంఘం టి యు డబ్ల్యూజే (ఐ జేయు) మాత్రమే నని రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం ఎ కే పైసల్ అన్నారు. గురువారంనాడు సంగారెడ్డిలోని టీఎన్జీవో భవన్లో జిల్లా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పైసల్ మాట్లాడుతూ దశాబ్దాలుగా జర్నలిస్టుల కోసం తమ సంఘం పోరాడుతుందని చెప్పారు. మండల స్థాయి జర్నలిస్టులకు ఇంటి స్థలాలను సాధించడం లోనూ, హెల్త్ కార్డులు మంజూరు చేయడంలోనూ తమ సంఘం ఎంతో కృషి చేసిందని చెప్పారు. గత ప్రభుత్వ హయాంలో హెల్త్ కార్డుల గురించి అనేకసార్లు విన్నవించామని, ఫలితం లేకపోయిందని చెప్పారు ఈ ప్రభుత్వ హయాంలో కూడా అదే నిర్లక్ష్యం కనబడుతోందని అన్నారు .త్వరలో దీనిపైన ఉద్యమ కార్యాచరణను ప్రకటించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజా ప్రతినిధులందరిని కలిసి తొలుతగా విన్నవిస్తామని అన్నారు. అప్పటికి ప్రభుత్వం స్పందించకపోతే అవసరమైతే మహాధర్నా




చేపడతామని తెలిపారు. వచ్చే ఆగస్టు నెల రెండో తేదీ వరకు జిల్లాలో సభ్యత్వ నమోదు కార్యక్రమం జరుగుతుందన్నారు.జిల్లా యూనియన్ అధ్యక్షుడు బండారు యాదగిరి మాట్లాడుతూ జిల్లాలోని అనేకమంది అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు రాలేదని చెప్పారు జిల్లా కేంద్రంలో సంగారెడ్డి తో పాటు అనేక చోట్ల జర్నలిస్టులు విన్నవిస్తున్నప్పటికీ ప్రభుత్వం స్పందించడం లేదని పేర్కొన్నారు అందుకని త్వరలో దీనిపైన పెద్ద ఎత్తున ఉద్యమాన్ని నిర్వహిస్తామని చెప్పారు. అంతేకాకుండా ప్రతి జర్నలిస్టుకు హెల్త్ కార్డును అందించేందుకు తమ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ఎంతో కృషి చేస్తున్నారని చెప్పారు అయినప్పటికీ ఆలస్యం జరుగుతున్నందున జర్నలిస్టు కుటుంబాలు నష్టపోతున్నాయని పేర్కొన్నారు. పేద మధ్యతరగతి జర్నలిస్టులకు వైద్యం భారంగా మారిందని తెలిపారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తక్షణమే హెల్త్ కార్డుల పాలసీని ప్రకటించాలని కోరారు. జర్నలిస్టుల గ్రూప్ ఇన్సూరెన్స్ పై కూడా జిల్లా స్థాయిలో ఒక నిర్ణయం తీసుకుంటామని అన్నారు. యూనియన్ సభ్యత్వ నమోదులో ప్రతి ఒక్కరు చురుకుగా పాల్గొనాలని కోరారు. జిల్లా ప్రధాన కార్యదర్శి విష్ణు ప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్ర నాయకత్వం ఇచ్చిన పిలుపు మేరకు అనేక కార్యక్రమాలు నిర్వహించామని అన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు అనిల్ ,ప్రధాన కార్యదర్శి ఆసిఫ్, ఉపాధ్యక్షుడు సిద్ధిక్,హౌసింగ్ కమిటీ సభ్యుడు అన్వర్, సీనియర్ నాయకులు పానుగంటి కృష్ణ, అజిత్, సిద్దన్న పాటిల్, విల్సన్, మసూద్ ఖాన్, మథిన్, మల్లేశంబాసిత్, ఫోటోగ్రాఫర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు ఆరిఫ్, సత్యనారాయణ, వెంకటేష్ యాదగిరి, హాజీ, నరేష్, మినాజ్, ఆంజనేయులు సంతోష్ , హరి, కృష్ణతదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఎన్నికైన తర్వాత మొదటిసారిగా సమావేశానికి హాజరైన ఎం ఏ కే పైసల్ కు యూనియన్ సభ్యులు ఘనంగా శాలువాతో సన్మానించారు.

## శేరి సతీష్ రెడ్డి జన్మదినం సందర్భంగా మెగా సేవా కార్యక్రమాలు...

**తెలుగు వెలుగు ప్రతినిధి కూకట్పల్లి:** కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ పట్టణ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని జూలై 18 నాడు అనేక ప్రజాప్రయోజన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు కె.పి.హెచ్.బి కల్చరల్, వెల్ఫేర్ ,స్పోర్ట్స్ అసోసియేషన్ ఒక ప్రకటనలో తెలియజేశారు.సుదీర్ఘకాలంగా పార్టీ మారకుండా కాంగ్రెస్ పట్ల నిబద్ధతతో నిలిచిన నాయకుడిగా సతీష్ రెడ్డి గారు, పి.జె.ఆర్ గారి శిష్యరికంలో రాజకీయ అనుభవాన్ని ఆర్జించి, ప్రజల సమస్యల పరిష్కారంలో విశేష పాత్ర పోషిస్తు వస్తున్నారన్నారు. ఆయన పుట్టినరోజును సేవా దినంగా మార్చుకోవడం నాయకుడిగా ఆయన ప్రత్యేకతను ప్రతిబింబిస్తోందనీ చెప్పారు. సతీష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా టెంపుల్ బస్సు స్టాప్ వద్ద ఉదయం 8:00 గంటల నుండి మధ్యాహ్నం 2:00 గంటల వరకుప్రముఖ హాస్పిటల్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్,మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్, కూకట్పల్లి ఇంచార్జ్ బండి రమేష్ హాజరుకానున్నారనీపార్టీ అభిమానులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై సేవా కార్యక్రమాలను విజయవంతం చేయాలని, సతీష్ రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేయాలని నిర్వాహకులు కోరుతున్నారు.

## చిన్నారిని ఆశీర్వదించిన నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి

**నెక్కొండ జూలై 17:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు మోడల్ స్కూల్ మాజీ చైర్మన్ గంధం రాజు,గంధం సుధాకర్ ల సోదరుడు గంధం మహేందర్ కూతురి శారి ఫంక్షన్ కి హాజరై చిన్నారిని ఆశీర్వదించడం జరిగింది. నర్సంపేట పిసిసి సభ్యులు సొంటి రెడ్డి రంజిత్ రెడ్డి,రామాలయం కమిటీ చైర్మన్ కొమ్మారెడ్డి సుధాకర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శి కుసుమ చెన్నకేశవులు, ఓబీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రాచకొండ రఘు, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కెవి సుబ్బారెడ్డి,నెక్కొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ రావుల మహిపాల్ రెడ్డి,మైనార్టీ కాంగ్రెస్ నాయకులు ఎండి అన్వర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మెట్టు నరసింహారెడ్డి, తదితరులు చిన్నారిని ఆశీర్వదించారు.

## రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్‌కు సెలెక్ట్ అయిన ఆర్డీఎఫ్ విద్యార్థి

**నెక్కొండ జూలై 17:**వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలోని రెడ్లవాడ గ్రామంలో గల ఆర్డిఎఫ్ రెడ్లవాడ హై స్కూల్ కు చెందిన భూక్య మోక్షిత్ 4వ ,తరగతి విద్యార్థి ఈనెల 3న హకీంపేటలో జరిగిన రాష్ట్రస్థాయి స్పోర్ట్స్ స్కూల్ సెలక్షన్లో మంచి ప్రతిభను కనబరిచి సీటు సాధించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సిహెచ్ .చేరాలు , ఆర్డిఎఫ్ జనరల్ సెక్రటరీ, కిరణ్ ,ఇన్చార్జులు రవి, రాజు, మరియు పిఈటి నాగేశ్వర్, ఉపాధ్యాయ బృందం మరియు తల్లిదండ్రులు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు అభినందించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం

- అందోల్ నియోజకవర్గంలో పంటలకు సాగు కోసం సింగూరు ఎడమ కాలువ ద్వారా మీరు విడుదల
- పుల్కల్లోనికెజిబివి ,జూనియర్ కాలేజ్, రెసిడెన్షియల్ పాఠశాలలను తనిఖీ చేసిన మంత్రి.రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ






**సంగారెడ్డి జిల్లా జూలై 17 తెలుగు వెలుగుప్రతినిధి**గురువారం సింగూర్ ప్రాజెక్ట్ ఎడమ కాలువ ద్వారా అందోల్ నియోజకవర్గం లోని పుల్కల్ ,చౌటకూర్, ఆందోల్ మండలాలలో ఖరీఫ్ పంటల సాగు కోసం 100 క్యూసెక్కుల నీటిని గురువారం రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం ఆశించిన స్థాయిలో వర్షాలు లేకున్నప్పటికీ సింగూర్ ప్రాజెక్టు ఎడమ కాలువ ద్వారా నియోజకవర్గంలోని ఆయకట్టుకు సాగునీరు అందించడం కోసం ప్రభుత్వం మొదటి విడతలో 100 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.ఈ నీటితో ఆయకట్టు పరిధిలోని చెరువుల కుంటలు నింపడంతో పాటు పంటలు సాగు రైతులకు ప్రారంభించినట్లు తెలిపారు . సింగూరు నుండి ఆకట్టుకు నిరు విడుదల కావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.**పుల్కల్ లోని విద్యాసంస్థలను తనిఖీ చేసిన మంత్రి**మండల కేంద్రమైన పుల్కలోని రెసిడెన్షియల్ పాఠశాల కేజీబీవీపీ పాఠశాల, జూనియర్ కళాశాల, మోడల్ పాఠశాలలను మంత్రి దామోదర్ రాజనర్సింహ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా విద్యాసంస్థల నుండి విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. నియోజకవర్గాన్ని ఎడ్యుకేషన్ హబ్ గా మర్చనున్నట్లు తెలిపారు. ఆయా విద్యాసంస్థలోని సమస్యలను త్వరలో పరిష్కరించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకొని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. విద్యాసంస్థల్లో శానిటేషన్ పై దృష్టి పెట్టడంతో పాటు , సి ఎస్ ఆర్ నిధులతో ఆయా విద్యాసంస్థల్లో జరుగుతున్న అభివృద్ధి పనులు అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.

## టెక్స్ అకాడమీ చేత ఉచిత కంప్యూటర్ కోర్సులు

- కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జులై 17 తెలుగు వెలుగు :**ఎయిమ్స్ డిగ్రీ కాలేజీ (బి.సి.ఎ, బి.కాం, బి.బి.ఎ)లో టెక్స్ అకాడమీ ఆధ్వర్యంలో (బి.సి.ఎ, బి.కాం, బి.బి.ఎ) విద్యార్థిని,విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్ కోర్సులను అందించడానికి (బి.సి.ఎ, బి.కాం, బి.బి.ఎ)విభాగాలకు చెందిన విద్యార్థులను ఎంపిక చేసేందుకు ఉచిత ఆన్లైన్ స్కాలర్షిప్ పరీక్ష నిర్వహించింది.పరీక్షలో విజయం సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ఉచిత కంప్యూటర్ కోర్సులను అందించనున్నారు.అయితే ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు ఎయిమ్స్ డిగ్రీ కాలేజీ (బి.సి.ఎ, బి.కాం,బి.బి.ఎ) డైరెక్టర్ గోవర్ధన్ రెడ్డి టెక్స్ అకాడమీకి ధన్యవాదాలు తెలియ జేసారు. ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన విద్యార్థిని,విద్యార్థులకు ఈ సదావకాశాన్ని వినియోగించుకొని జీవితం లో ఉన్నతా శిఖరాలను అధిరోహించాలని కోరుకున్నారు.ఈ సందర్భంగా ఉచిత ఆన్లైన్ పరీక్షను నిర్వహించినందుకు ఎయిమ్స్ డిగ్రీ కాలేజీ (బి.సి.ఎ, బి.కాం, బి.బి.ఎ) ప్రిన్సిపాల్ సయ్యదా ఖదీజా అఫ్షాన్ మాట్లాడుతూ ఇలాంటి ఉచిత స్కాలర్షిప్ పరీక్ష,కోర్సులు, ప్లేస్మెంట్ అందించే డ్రైవ్ల విద్యార్థుల ప్రకాశవంతమైన కెరీర్కు ఖచ్చితంగా సహాయపడతాయని అన్నారు.టెక్స్ అకాడమీ మెహదీపట్నం బ్రాంచ్ మేనేజర్ ఆరతి కుష్వాహ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు జీవితంలో నిరంతర కృషి తపనతో ఎన్నోవిజయాలు సాధించవచ్చన్నారు.టెక్స్ అకాడమీ కార్పొరేట్ కమ్యూనికేషన్స్ మేనేజర్ మోహన్ దాస్ ఉచిత స్కాలర్షిప్ పరీక్ష లో విజయం సాధించిన వారికి,ధన్యవాదాలు తెలియ జేసారు, ఈ అవకాశాన్ని సద్వినియోగం పరుచుకొని జీవితంలో స్థిర పడాలని తెలిపారు.కార్యక్రమంలోటెక్స్ అకాడమీ సిబ్బంది రామ్ ఫులారి,ఎయిమ్స్ డిగ్రీ కాలేజీ అధ్యాపకులు ,సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# బీటలు వారిన ఊడుపు పొలంలో "మాజీ ఎమ్మెల్యే" స్కూటర్ పై "రౌండ్"

- సాగునీటి ఎద్దడితో తీవ్ర ఇబ్బంది ఎదుర్కొంటున్న రైతులు: మాజీ ఎమ్మెల్యే సత్తి

**తెలుగు - వెలుగు, తూ.గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** పెదపూడి మండలం కైకవోలులో రైతులను సాగునీటి ఎద్దడి తీవ్రంగా వేధిస్తోందని ఆయకట్టుకు నీరు అందక వరి పొలాలు నెరలు బారుతున్నాయని దీంతో వరి నాట్లు ఎండిపోవడంతో సాగుదారుల పరిస్థితి దయనీయంగా మారిందని అనపర్తి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, వైయస్సార్సీపి సమన్వయకర్త డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఊడ్పు పొలాల్లో మాజీ ఎమ్మెల్యే "సత్తి" స్కూటర్ పై రౌండ్ వేసి అక్కడ పరిస్థితిని విలేకరులకు వివరించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే సత్తి మాట్లాడుతూ గతంలో ఎప్పుడు చూడని విధంగా పొలాలు పగుళ్ళతో నిండిపోయాయని ఇప్పుడే ఇలాంటి పరిస్థితి నెలకుంటే రానున్న రోజుల్లో మరింత దారుణ పరిస్థితి ఏర్పడే అవకాశం ఉందని రైతులు పెట్టిన పెట్టుబడులు నష్టపోయే పరిస్థితి ఏర్పడుతుందని పేర్కొన్నారు. రైతులకు ఇప్పటివరకు కూడా రాయితీ, రైతు భరోసా, క్రాప్ ఇన్సూరెన్స్ వంటి పథకాలు అమలు కాలేదని మాజీ ఎమ్మెల్యే అన్నారు. వైసిపి ప్రభుత్వం హయాంలో రైతుల భరోసా కోసం ప్రీమియం ప్రభుత్వమే కట్టిందని కూటమి ప్రభుత్వ మాత్రం ప్రీమియం భారం రైతుల



మీద మోపుతుందని విమర్శించారు. రానున్న రోజుల్లో రైతులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని లేదంటే రైతుల సంక్షేమం కోసం వైయస్సార్సీపి తరపున ఉద్యమాలు చేయడానికి "సిద్ధం" అని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు అద్దంకి ముక్తేశ్వర రావు, గుత్తుల రమణ, సాంబత్తుల చంటి, పేపకాయల వెంకటలక్ష్మి వెంకటరమణ, కోసూరి వాసు, పండు,తిమ్మరాజు రాజాబాబు, నీలం సత్తిబాబు, సూరిబాబు, మేడిశెట్టి త్రిమూర్తులు, శివాజీ రాజు, రామచంద్ర చౌదరి, సావాడ వెంకటరమణ,సావాడ రాంబాబు, జి తాతబ్బాయి, రాయుడు చౌదరి, ఇక పలువురు రైతులు పాల్గొన్నారు.

# శ్రీ దుర్గమ్మ తల్లి జాతర మహోత్సవానికి మాజీ మంత్రి హరీష్ రావుకి ఆహ్వానం...



**సదాశివపేట జూలై 17 తెలుగు వెలుగు ప్రతినిధి:** పట్టణంలో ఈ నెల 18 తేదీన జరిగే రంగం జాతర మహోత్సవ కార్యక్రమానికి మాజీ మంత్రివర్యులు హరీష్ రావు హాజరు కావాలని సంగారెడ్డి శాసనసభ్యులు చింత ప్రభాకర్ తనయుడు చింత సాయినాథ్ ఆధ్వర్యంలో శ్రీ దుర్గా భవాని ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రిక అందజేశారు.హరీష్ రావు నివాసం వెల్లి ఆహ్వాన పత్రిక అందజేశారు.ధనంజయ గౌడ్, ఫణికృష్ణ, ,పెద్దాగౌడ్, సంక్షేయ్ గౌడ్,పాలనేత్ర గౌడ్ పాల్గొన్నారు..

# మూడు రోజులలో ఆటో దొంగను పట్టుకున్న శంకర్‌పల్లి పోలీసులు



**శంకర్‌పల్లి తెలుగు వెలుగు జూలై 17:** మూడు రోజులలో ఆటో దొంగను పట్టుకున్న ఘటన శంకర్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ జిల్లా నవాబుపేట మండల కద్చుర్ల గ్రామానికి చెందిన దుర్గంచెరువు రాజేంద్రప్రసాద్ (25) మద్యానికి బానిసై జల్సాలకు అలవాటు పడి 2014 సంవత్సరం నుండి ఇప్పటి వరకు14 సార్లు వికారాబాద్, మర్పల్లి, మోమిన్ పేట్, చెన్గోముల్, సదాశివ పేట్, పరిగి మొదలైన పోలీస్ స్టేషన్ పరిధిలలో ఆటోలను దొంగతనాలు చేశాడు. అయితే చివరగా సదాశివపేట పోలీస్ స్టేషన్ కేసులో జైలు శిక్ష అనుభవించి పది రోజుల క్రితమే విడుదల అయ్యాడు. ఈనెల 14న శంకర్‌పల్లి మున్సిపల్ పరిధిలోని ఫతేపూర్ లో ఇంటి బయట పార్కు చేసిన ఆటోను రాత్రి సమయంలో దొంగిలించాడు. ఆటోను వేరొక పట్టణంలో ప్యాసింజర్ కి కిరాయికి తిప్పుతూ దానిపై వచ్చిన డబ్బులను జల్సాలకు మద్యం సేవించడానికి ఖర్చు చేశాడు. గురువారం శంకర్‌పల్లి పోలీసులు వెంకిపల్లి దగ్గర వాహనాలు తనిఖీ చేస్తుండగా నిందితుడు ఆటోలో పారిపోతుండగా పట్టుకొని అరెస్టు చేసి కోర్టుకు తరలించారు. అయితే సైడ్ లాక్ వెయ్యని ఆటోలని మాత్రమే టార్గెట్ గా చేసి దొంగతనాలు చేశాడు. మూడు రోజులలో ఆటో దొంగను పట్టుకున్న ఎస్ఐ శ్రీశైలం, కానిస్టేబుల్ శ్రీనివాస్, నాగభూషణం లను సీఐ శ్రీనివాస్ గౌడ్ అభినందించారు.

# అమ్మవారి చల్లని చూపు అందరిపై ఉండాలి

- ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ రెడ్డి
- కిషన్ నగర్‌లో ఘనంగా మైసమ్మ బోనాలు
- పాల్గొన్న ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి

అమ్మవారి చల్లని చూపు ప్రజలందరిపైన ఉండాలని ప్రజలందరు ఆయురారోగ్యాలతో సంతోషాలతో ఉండేలా అమ్మవారి ఆశీర్వాదం ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి.షాద్ నగర్ నియోజకవర్గం ఫరుక్ నగర్ మండలంలోని కిషన్ నగర్ గ్రామంలో జరుగుతున్న మైసమ్మ బోనాల పండుగ పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి.మాజీ సర్పంచ్ శ్రీశైలం యాదవ్,మాజీ సర్పంచ్ శంకర్ రెడ్డి ,మాజీ ఎంపిటిసి శివరాజ్ యాదవ్, మాజీ ఎంపిటిసి కట్ట వెంకటేష్ గౌడ్,నాయకులు మాదేవ్ పూర్ రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి, రవి,పాండు, లింగం యాదవ్, శ్రీనివాస్ గౌడ్, అల్వాల ఆంజనేయులు, రాజు, భీమయ్య ,రఘు భువనగిరి , ప్రవీణ్ గౌడ్,సురేష్ యోగి ,ప్రభాకర్ ,బుజ్జిబాబు నాయక్, యాదయ్య, దినేష్ సాగర్, మధు పాల్గొన్నారు



# విద్యార్థులను సన్మానించిన ఎమ్మెల్యే జారె



**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ట్రిపుల్ ఐటి సీటు సాధించిన విద్యార్థులను స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ ఘనంగా సన్మానించారు. గురువారం స్థానిక హైస్కూల్‌లో హెచ్ఎం పి హరిత అధ్యక్షతన విద్యార్థులను అభినందించుటకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్య లేనిదే అభివృద్ధి లేదని అందుకే విద్యారంగాన్ని వైద్య రంగాన్ని అభివృద్ధి చేయడానికి నిరంతరం శ్రమిస్తున్నానని అన్నారు. ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధతో చదవాలని 10వ తరగతిలో ఉన్నత మార్కులు సాధించాలని అన్నారు. ఒకే పాఠశాల నుండి ఆరుగురు విద్యార్థులు త్రిబుల్ ఐటీ సాధించడంలోనే ప్రధానోపాధ్యాయురాలు ఉపాధ్యాయుల కృషి కనబడుతుందని అన్నారు. ట్రిపుల్ ఐటిలో ప్రవేశం పొందిన విద్యార్థినిలను వారి తల్లిదండ్రులను, విద్యార్థులను తీర్చిదిద్దిన పాఠశాల హెచ్ఎం హరిత ను ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ సందర్భంగా పాఠశాలల అభివృద్ధికి నేను సైతం చేయూత కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం రుచి చూశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి ప్రసాదరావు, కాంగ్రెస్ నాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతిబాపూలే పాఠశాలను తనిఖీ చేసిన మంత్రి పొంగులేటి





**తెలుగు వెలుగు ప్రతినిధి, అశ్వారావుపేట:** అశ్వారావుపేటలో గల మహాత్మ జ్యోతిబా ఫూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలను రాష్ట్రరెవెన్యూ గృహనిర్మాణం సమాచార, పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, భద్రాచలం ఐటిడిఏ పీవో బి రాహుల్‌తో కలిసి ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలలోని విద్యా పరిస్థితులు, హాస్టల్ వసతులు, విద్యార్థులకు అందుతున్న ఆహారం, నీటిసరఫరా, శుభ్రత తదితర అంశాలపై సమీక్ష నిర్వహించారు. హాస్టల్‌లో ఉన్న విద్యార్థులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు అవసరాలు తెలుసుకున్నారు. విద్యార్థుల అభిప్రాయాలను అడిగి సంతృప్తికరంగా ఉన్నారా అని అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో మంత్రి పొంగులేటి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు అన్ని ఉత్తమంగా పనిచేయాలన్నదే సీఎం రేవంతరెడ్డి ఆశయమని వారి శ్రేయస్సు కోసం వ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహిస్తూ నూతన మెనూ, సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఏ అసౌకర్యం కలగకుండా అన్ని వసతులు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని పేర్కొన్నారు. హాస్టల్ యాజమాన్యానికి ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్తంగా టీబీ సమూలన నివారణకు పీఎం,సీఎం కృషి: ఎమ్మెల్యే "నల్లమిల్లి"





**తెలుగు - వెలుగు,తూ. గో. జిల్లా బ్యూరో (అనపర్తి):** దేశవ్యాప్తంగా సమూలంగా టిబి నివారించాలనే ఆలోచనతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ "టిబి విముక్త భారత్ అభియాన్" కార్యక్రమం చేపట్టడం జరిగిందని అదేవిధంగా రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ గా తీర్చిదిద్దాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఉన్నారని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు.గురువారం అనపర్తి ఏరియా ఆసుపత్రిలో ప్రధానమంత్రి టిబి విముక్త భారత్ అభియాన్ లో భాగంగా 35 మంది టిబి పేషెంట్లకు ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పౌష్టికాహార కిడ్స్ అందజేయడం జరిగింది. గత ప్రభుత్వ హయంలో ఆర్థిక పరిస్థితి చిన్న భిన్నం కావడం జరిగిందని దీంతో ముఖ్యమంత్రి పి ఫోర్ విధానం తీసుకురావడం పబ్లిక్, ప్రైవేట్ పార్టనర్ షిప్ తో సంక్షేమం అభివృద్ధికీ ముందుకు వెళ్లాలని ఒక వినూతన ఆలోచన చేయడం జరిగింది అని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు. బలబద్రపురంలో క్యాన్సర్ వ్యాధి గ్రాసిమ్ పొల్యూషన్ వలనే అనే అభిప్రాయం ప్రజానీకంలో ఉందని దీన్ని తొలగించాల్సిన బాధ్యత కూడా మీపై ఉందని గ్రాసిమ్ సంస్థ ను ఉద్దేశించి అన్నారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రి ఒక అద్భుతమైన ఆలోచనతో భారతదేశాన్ని, ఆంధ్రప్రదేశ్ ను ఆరోగ్యం అంతగా తీర్చిదిద్దాలని చేస్తున్న ప్రయత్నం అద్భుతమని ఎమ్మెల్యే నల్లమిల్లి అన్నారు. అదేవిధంగా ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన అనపర్తి ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సమావేశంలో పలు కీలక విషయాలు చర్చించడం జరిగింది.ఈ కార్యక్రమంలో డిటిసిఓ డాక్టర్ వసుంధర, అనపర్తి ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ తాడి రామ గురెడ్డి, సిఎస్ ఆర్ఎమ్ఓ డాక్టర్ పద్మ శ్రీ, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మేడపాటి సత్యనారాయణ రెడ్డి (అన్నవరం), దుర్గాప్రసాద్, రాంబాబు, మల్లేశ్వరి, ఇతర వైద్యులు, కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీ పూర్వ వైభవానికి కృషి చేయాలి: మాజీ ఎమ్మెల్యే "సత్తి"



**తెలుగు - వెలుగు, తూ.గో.జిల్లా బ్యూరో (అనపర్తి):** వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పెదపూడి మండలం గొల్లల మామిడాడ గ్రామ కమిటీ మేడపాటి తాతారెడ్డి, కో కన్వీనర్ ద్వారంపూడి రెడ్డిని పార్టీ నియమించింది.ఈ సందర్భంగా గురువారం అనపర్తి వైసిపి కార్యాలయంలో తాతారెడ్డి, ద్వారంపూడి రెడ్డిని మాజీ ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి శాలువాతో సత్కరించి అభినందించారు. గ్రామంలో పార్టీ అభివృద్ధికి కృషిచేసి, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావాలని నేతలు, కార్యకర్తలకు మాజీ ఎమ్మెల్యే సత్తి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అద్దంకి ముక్తేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ గుత్తుల వెంకటరమణ, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు సాంబత్తుల చంటి, పార్టీ రాష్ట్ర వ్యవసాయ సంయుక్త కార్యదర్శి నాగమల్ల వీరభద్రరావు, సర్పంచుల మండల సమాఖ్య అధ్యక్షులు కోసూరి వాసు, రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి మండ రాజారెడ్డి, పిఎసిఎస్ సొసైటీ మాజీ చైర్మన్ సబ్బెళ్ళ తమ్మి రెడ్డి, పార్టీ సీనియర్ నేత ద్వారంపూడి వెంకటరెడ్డి, రాష్ట్ర యువజన విభాగ సమితి కార్యదర్శి నల్లమిల్లి విజయ్ రెడ్డి, మండల జి సి ఎస్ కన్వీనర్ కర్రి శ్రీ వెంకటరెడ్డి,చిన్నం సూర్యప్రకాశ్ రెడ్డి, మేడపాటి శ్రీను, సుధాకర్ బాబు తదితరులు ఉన్నారు.

# చిలకమర్రి రవీందర్ రెడ్డి హత్యకు కుట్ర..!?

- బోనాల వేడుకల్లో లేపేసేందుకు ప్లాన్
- "కోటి"ని రెచ్చగొట్టిందెవరు..?
- వచ్చే ఎన్నికల్లో సర్పంచ్ గా పోటీ చేసేందుకు కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి వ్యూహం
- రవీందర్ రెడ్డినీ అడ్డు తొలగించుకోవాలని అనుకున్నది ఎవరు..?
- పచ్చని పల్లెల్లో ఎన్నికల రాజకీయ చిచ్చు

పచ్చని పల్లెల్లో స్థానిక ఎన్నికల రాజకీయ వేడి ఇప్పుడే రగులుతుంది.. షాద్ నగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిలకమర్రి రవీందర్ రెడ్డి పై బోనాల వేడుకల్లో అందరూ చూస్తుండగానే గొంతు కోసి హత్య చేసేందుకు కుట్ర పన్నిన నేపథ్యంలో అసలు రవీందర్ రెడ్డి ప్రత్యర్థులు ఎవరు ఎందుకు ఈ ప్లాన్ వేశారు అన్న కోణంలో ఇప్పుడు గ్రామంలో ప్రజలు చర్చోప చర్చలు చేస్తున్నారు. రవీందర్ రెడ్డి హత్యకు ముందే ప్లాన్ సిద్ధమైనట్లు తెలుస్తోంది. గురువారం ఫరూక్ నగర్ మండలం చిలకమర్రి గ్రామంలో బోనాల వేడుకల సందర్భంగా అదే గ్రామానికి చెందిన ధ్యాప శివకృష్ణారెడ్డి అలియాస్ కోటి బ్లేడుతో కాంగ్రెస్ నాయకుడు రవీందర్ రెడ్డి గొంతు కోశాడు. రవీందర్ రెడ్డి అనుచరులు గ్రామస్తులు వెంటనే ఇది చూసి దీనిని ఆపే ప్రయత్నం చేశారు. దీంతో శివకృష్ణారెడ్డి అలియాస్ కోటి వారిపై కూడా దాడికి పూనుకున్నాడు. గ్రామస్తుల సహకారంతో వెంటనే రవీందర్ రెడ్డిని ఈ అఘాయిత్యం నుండి కాపాడి షాద్ నగర్ పట్టణంలోని గాయత్రి ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. బ్లేడుతో గొంతు కోయడంతో రవీందర్ రెడ్డి గొంతు నరం తెగినట్లు ప్రాథమిక వైద్యం అందించిన వైద్య సిబ్బంది తెలిపారు. పరిస్థితి





షాద్ నగర్ గాయత్రి ఆసుపత్రి వద్ద దృశ్యం.. కేపి

విషమించడంతో రవీందర్ రెడ్డిని మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ తరలించారు. రవీందర్ రెడ్డితో నిన్న గ్రామంలో ధ్యాప శివకృష్ణారెడ్డి అలియాస్ కోటి కుటుంబ సభ్యులతో గొడవ జరిగినట్లు తెలుస్తుంది. నిన్ననే ఘర్షణ పూరితంగా సమస్య నెలకొనడంతో రవీందర్ రెడ్డి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పోలీసులు అతని అదుపులోకి తీసుకున్నట్లు తెలుస్తోంది. గురువారం రోజు బోనాలు కావడంతో గ్రామానికి వచ్చిన రవీందర్ రెడ్డిని తనకు పోలీసులను పట్టించారన్న కోపం మరోవైపు రవీందర్ రెడ్డి కి రాజకీయ ప్రత్యర్థులు కొందరు అతనికి నూరిపోసి ఏం జరిగినా చూసుకుంటాను అతని పక్కకు తప్పించి అనే రీతిలో స్కెచ్



హాలో షాద్ నగర్ కేపీ



బ్లేడుతో గొంతు కోసిన కోటి

వేసినట్లు విశ్వసనీయ సమాచారం. రాజకీయంగా తమకు అడ్డు ఉన్నాడన్న నేపథ్యంలో కొందరు రవీందర్ రెడ్డి పై రెచ్చగొట్టి పథకం ప్రకారం చంపాలని కుట్ర చేసినట్లు గ్రామస్తులు చర్చించుకుంటున్నారు. కొందరు మీడియా కార్యాలయాలకు ఫోన్లు చేసి నిన్న జరిగిన గొడవ ఈరోజు జరిగిన పతంగం గురించి పూసగుచ్చినట్టు వివరించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో సర్పంచ్ పదవి కోసం రవీందర్ రెడ్డి కృషి చేస్తున్నారు. గతంలో కూడా సర్పంచుగా పోటీ చేసి స్వల్ప ఓట్ల మెజార్టీతో రవీందర్ రెడ్డి ఓడిపోయారు. ఈసారి ఎలాగైనా గెలవాలని కృషి పట్టుదలతో ఉన్నారు. పైగా అధికార పార్టీకి చెందిన నాయకుడు కాబట్టి గెలుపుకు అవకాశాలు రవీందర్ రెడ్డి కి చాలా ఉన్నాయని గ్రామస్తులు అంటున్నారు. ఈ నేపథ్యంలో రవీందర్ రెడ్డితో నిన్నటి నుండి గిల్లికజ్జాలు పెట్టుకుని అతనిపై దాడి చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతూనే ఉన్నాయి. గురువారం గ్రామానికి చెందిన ధ్యాప శివకృష్ణారెడ్డి అలియాస్ కోటి బోనాల వేడుకలు అందరు చూస్తుండగానే బ్లేడుతో రవీందర్ రెడ్డి గొంతు కోశాడు. వీరి ఇరువురికి మధ్య పెద్దగా ఎలాంటి విభేదాలు లేవు. మరి ఎందుకు చంపాలని స్కెచ్ వేశారు..? దీని వెనుక ప్రధాన సూత్రధారులు ఎవరు..? పోలీసుల విచారణలో తెలియాల్సి ఉంది. ఈ ఘటనతో స్థానిక ఎన్నికలకు ముందే పచ్చని పల్లెల్లో రాజకీయ చిచ్చు రగిలింది..

# దుమ్ము లేపిన "దూసకల్ బిడ్డ"..!

**● షాద్ నగర్ బోనాల్లో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి జోష్ ● పటేల్ రోడ్‌లో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా బోనాలు ● హాజరైన స్థానిక నాయకులు ప్రముఖులు తదితరులు**

**● భారీగా తరలివచ్చిన జనం**



షాద్ నగర్ బోనాల్లో దూసకల్ ముద్దు బిడ్డ, నియోజకవర్గ ప్రజల స్నేహశీలి మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి దుమ్ము లేపారు. షాద్ నగర్ పట్టణంలోని పటేల్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కే చెన్నయ్య ఆధ్వర్యంలో జరుగుతున్న బోనాలకు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ అంగనూరు విశ్వం తదితరులు హాజర య్యారు. చేపట్టిన బోనాల సందడిలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పోతు రాజుల విన్యాసాలు ఒకవైపు, యువత కేరింతలు మరోవైపు ఈ మధ్యలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి తనదైన స్టైల్ లో డప్పు దరువుకు చిందులేస్తూ ప్రజలు జోష్ నింపారు. చాలాసేపు బోనాల సందర్భంగా నృత్యాలు చేస్తూ కాంగ్రెస్ నాయకులు అందరూ కలిసి చిందులు వేశారు. అమ్మవారిని ఆరాధిస్తూ నియోజకవర్గ ప్రజలు చల్లంగా ఉండాలని రాష్ట్రం సుబి క్షంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి ఈ సందర్భంగా అమ్మవారిని కోరుకున్నట్లు తెలిపారు..

# వైభవంగా మైసమ్మ,పోచమ్మ బోనాలు

**● తెలంగాణ సంస్కృతిలో భోనాలకు ఎంతో ప్రత్యేకత ఉంది ● ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి ● షాద్ నగర్ లోని పలు కాలనీలలో,చటాన్ పల్లి మరియు పుట్టవాణిగూడ లోమైసమ్మ,పోచమ్మ బోనాలు**


**● హాజరైన ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగరకుంట నవీన్ రెడ్డి**



తెలంగాణ సంస్కృతిలో భోనాలకు ఎంతో ప్రత్యేకత ఉందని గ్రామ దేవతల బోనాలను తరతరాలుగా ఎంతో వైభవంగా పల్లె పట్టణం అనే తేడా లేకుండా నిర్వహిస్తూవస్తు మన సంస్కృతిని మనమందరం భక్తి శ్రద్ధలతో పాటిస్తూ ముందుకు తీసుకెళ్లాలని అమ్మవారి ఆశీస్సులు మనందరిపై ఎప్పుడూ ఉంటాయని అన్నారు ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నాగర కుంట నవీన్ రెడ్డి.షాద్ నగర్ లోని నెహ్రూకాలనీ,భగత్ సింగ్ కాలనీ,చటాన్ పల్లి మరియు కేశంపేట మండలం పుట్టవానిగూడలలో ఘనంగా నిర్వహించిన పోచమ్మ,మైసమ్మ బోనాల కార్యక్రమాలలో పాల్గొని అమ్మ వారి ఆశీర్వాదం తీసుకున్నారు ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి గూడ మాజీ సర్పంచ్ తాండ్ర విష్ణువర్ధన్ రెడ్డి,పుట్టవాని గూడ మాజీ సర్పంచ్ జగన్,పుట్టవాని గూడ మాజీ కో ఆప్షన్ మెంబెర్ రాజు నాయక్ మాజీ కౌన్సిలర్స్ శ్రీనివాస్ గౌడ్,నడికుడ సరిత యాదగిరి యాదవ్, మాజీ PACS వైస్ చైర్మన్ పాండురంగ రెడ్డి,నాయకులు రఘునాథ్ యాదవ్,దినేష్ సాగర్ అడ్డు అజాజ్ , పాలమాకుల చెన్నయ్య,నందరం అశోక్, నల్లమోని బిక్షపతి, జంగ రాజు,సురేష్,శ్రీపాల్ రెడ్డి,శివ, వడ్డే యాదయ్య, నల్లమొని శంకర్, మురళి యాదవ్,రామ్ నగర్ లడ్డు, అంజయ్య,శ్రీధర్,నడికుడ సంతోష్,భరత్,శ్రీను,శివ,రాజు, మధు, సుధీర్, తదితరులు పాల్గొన్నారు.

# దూసకల్ గ్రామంలో ధూమ్ ధాం బోనాల పండుగ

**- హాజరైన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి**



ఆషాడ మాసం పురస్కరించకుని తన స్వగ్రామం ఫరూఖ్ నగర్ మండలం దూసుకల్ గ్రామంలో ధూమ్ దాంగా బోనాలు జరిగాయి. పోచమ్మ తల్లీ బోనాలను దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆయన వెంట షాద్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ విశ్వం, చందు యాదవ్, యదయ్య, గోపాల్ నాయక్, ఫయిజ్,ఆంజనేయులు గౌడ్, నందు గౌడ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా కట్టమైసమ్మ బోనాలు

**● ముఖ్యఅతిథిగా పాల్గొన్న షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**



షాద్ నగర్ మున్సిపల్ పరిధిలోని 22వ వార్డు పరిధిలోని భగత్ సింగ్ కాలనీలో వెలిసినటువంటి కట్టమైసమ్మ ఆలయంలో ఆలయ కమిటీ అధ్యక్షులు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఈరోజు ఘనంగా బోనాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, స్థానిక మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్ పాల్గొన్నారు . కట్ట పోచమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని దాతల సాయంతో నిర్మించిన అన్నదాత సత్రాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ స్థానిక మాజీ కౌన్సిలర్, ఆలయ కమిటీ సభ్యులు దాతల సాయంతో నిర్మించినటువంటి అన్నదాత సత్రాన్ని ప్రారంభోత్సవం చేయడం చాలా ఆనందంగా అనిపిస్తుంది. భవిష్యత్తులో ఈ గుడి కి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. వార్డులో మహిళలు పిల్లలు ఆటపాటలతో పోతురాజుల విన్యాసాలతో బోనాల పండుగ నిర్వహించడం చాలా సంతోషంగా ఉత్సాహంగా ఈ పండుగ నిర్వహించుకోవడం అమ్మవారి కృప అందరిపై ఉండాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మాజీ కౌన్సిలర్ నడికుడ సరిత యాదగిరి యాదవ్, ఆలయ కమిటీ అధ్యక్షులు నలమోని శ్రీధర్ ముదిరాజ్, ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు నలమోనీ బిక్షపతి ముదిరాజ్, ఆలయ కమిటీ గౌరవ సలహాదారులు నడికుడ యాదగిరి యాదవ్, ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి జంగరాజు ముదిరాజ్ ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు రోమియో రమేష్, ప్రచార కార్యదర్శి సురేష్, ఆలయ కమిటీ సభ్యులు శ్రీశైలం గౌడ్ సిద్దోటం బీరయ్య తులసి రామ్ నాయక్ రాథోడ్, నరసింహులు యాదవ్ మహమ్మద్ అలీ నరేష్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు తుపాకుల శేఖర్ ముదిరాజ్,అందే మోహన్ ముదిరాజ్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ముబారక్ అలీ ఖాన్, శ్రీనివాస్,సీసీ కెమెరాల శ్రీనివాస్, కుమ్మరి బాలరాజ్ ఆటో కుమార్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలలలో ఉపాధ్యాయుల డిప్యూటేషన్లు రద్దు చేయాలి

**● షాద్ నగర్ అసెంబ్లీ బిజెపి ఇంచార్జ్ అందె బాబయ్య ● మీడియా సమావేశానికి హాజరైన దేపల్లి అశోక్ గౌడ్, కక్కునూరి వెంకటేష్ గుప్తా, చెంది మహేందర్ రెడ్డి**



ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల డిప్యూటేషన్ల వల్ల విద్యార్థుల చదువు దెబ్బ తింటుందని వెంటనే డిప్యూటేషన్లను రద్దు చేయాలని భారతీయ జనతా పార్టీ షాద్ నగర్ అసెంబ్లీ ఇంచార్జ్ అందే బాబయ్య డిమాండ్ చేశారు. షాద్ నగర్ పట్టణంలోని ఏబీ కాంప్లెక్స్ లో గురువారం బీజేపీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది. ఈ మీడియా సమావేశానికి బిజెపి స్థానిక నాయకులు దేపల్లి అశోక్ గౌడ్, కక్కునురీ వెంకటేష్ గుప్తా, చెంది మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అందె బాబయ్య మాట్లాడుతూ జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులు తక్కువ సంఖ్యలో జాయిన్ అవుతున్నారని అక్కడ ఉండేట ఉపాధ్యాయులను డిప్టేషన్ పై పంపించే ప్రక్రియను వెంటనే ఉపరిసం పదించుకోవాలని పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే కార్యక్రమం చేపట్టాలని ఈ విధంగా విద్యార్థులు తక్కువయ్యారని పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులను పంపిస్తే ప్రభుత్వ పాఠశాలలు కనుమరుగవుతాయని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అన్నారు మన ముఖ్యమంత్రి రేపల్లె రేవంత్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలలో చదివారని ప్రభుత్వ చర్యలు తీసుకొని పాఠశాలలో బోధనలు సౌకర్యాలు పెంచి కార్పొరేట్ స్థాయిలో విద్యను బోధించాలని అప్పుడే ప్రభుత్వ పాఠశాలలో మనం కూడా సాధ్యమవుతుందని ఉపాధ్యాయులను డిప్రెషన్ చర్యలు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ అందె బాబయ్య డిమాండ్ చేసినారు. దేపల్లి అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో డిప్టేషన్ ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని ప్రభుత్వం మెరుగైన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కక్కునూరి వెంకటేష్ గుప్తా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా జిల్లా పరిషత్తు పాఠశాలలో డిప్టేషన్ పై ఉపాధ్యాయులను పంపే ప్రక్రియను వెంటనే ఉపసంహరించుకోవాలని పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు చేయాలని విద్యార్థులను పెంపొందించే చర్యలు చేపట్టాలని డిప్టేషన్ ప్రక్రియ వెంటనే ఆపేయాలని డిమాండ్ చేశారు చెంది మహేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో బోధించే ఉపాధ్యాయులు మంచి శిక్షణ పొందిన వ ఉపాధ్యాయులు ఉంటారని మంచి విద్యబోధన చేస్తారని ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులు పెంచడానికి కృషి చేయాలని డిప్టేషన్ ప్రక్రియ వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. పట్టణ అధ్యక్షులు హరి భూషణ్ పటేల్ ప్రధాన కార్యదర్శి నరసింహులు కేశంపేట ప్రధాన కార్యదర్శి పద్మ కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# చదువుతోనే విద్యార్థులకు ఉజ్వల భవిత

**● పాఠశాలలే పేదల తలరాతలు మార్చేది**

**● బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి**

**● హాజిపల్లి గ్రామంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు, షూలు పంపిణీ**

**● భవిష్యత్తులో డాక్టర్లు, లాయర్లు, పోలీసులు, టీచర్లు అవుతామని విష్ణువర్ధన్ రెడ్డికి మాటిచ్చిన విద్యార్థులు**





ఫరూక్ నగర్ మండలం హాజిపల్లి గ్రామంలో పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి జన్మదినం సందర్భంగా ప్రాథమిక పాఠశాలలో బిజెపి సీనియర్ నాయకులు ఇస్నాతి శ్రీనివాస్ ఆధ్వర్యంలో విద్యా ర్థులకు నోటు పుస్తకాలు, షూలు, టై-బెల్టులు, బోర్డులు అందజేశారు. ఈ సందర్భంగా పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ, చదువుతోనే పేదల తలరాతలు మారుతాయని, ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని గ్రామీణ ప్రాంత ప్రజలు ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చి నరేంద్ర మోడీ గారు విద్యాభివృద్ధికి అనేక రకాలుగా కృషి చేస్తున్నారని తెలిపారు. విద్యార్థులు తాము భవిష్యత్తులో డాక్టర్లు, లాయర్లు, టీచర్లు, పోలీసులు అయ్యి తమ తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకువస్తామని పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి గారికి మాట ఇచ్చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీనాథ్, ఉపాధ్యాయినిలు, పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ స్వాతి, నాయకులు ఇస్నాతి గంగాధర్, మోహన్ సింగ్, చేగు సుధాకర్ అప్ప, చిట్టెం లక్ష్మీకాంతరెడ్డి, రాజు నాయక్, సింగారం ప్రశాంత్, ఇస్నాతి ధరణిధర్, కటికే నవీన్, సింగారం రఘు, మహేశ్వరం నరసింహులు, కొండయ్యోల రాజు తదితరులు పాల్గొన్నారు.

# విద్య కోసం కృషి చేస్తున్న యువకుడు

**- ఆటో సదుపాయం కల్పించిన సాజిద్‌ను అభినందిస్తున్న సంతాపూర్ గ్రామస్తులు**






విద్యను అందరికీ సమానంగా చేర్చాలన్న మంచి ఆలోచనతో కేశంపేట మండల పరిధిలోని సంతాపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకుడు సాజిద్ మరోసారి తన సేవా మనసును చాటుకున్నారు.గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల దూరంగా ఉండటంతో చిన్నారులకు రాకపోకలలో ఇబ్బందులు తలెత్తుతున్న విషయం తెలుసుకున్న సాజిద్, తల్లిదండ్రుల అభిప్రాయాన్ని తెలుసుకొని తాను స్వయంగా ఖర్చులు భరిస్తూ విద్యార్థుల కోసం ఆటో సౌకర్యం ఏర్పాటు చేశారు.సాజిద్ తీసుకున్న ఈ సమాజ ప్రయోజనాత్మక నిర్ణయం గ్రామస్తులందరి అభినందనలందుకుంది. విద్యే భవిష్యత్ అని నమ్మి, చిన్నారులు చదువులో ముందుకు సాగేందుకు చేపట్టిన ఈ మంచి కార్యక్రమం అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని గ్రామ పెద్దలు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు వరలక్ష్మి ప్రభాకర్ రెడ్డి, రాములు, గ్రామ ప్రముఖులు చంద్రశేఖర్, రాజు, మహిపాల్, నర్సిరెడ్డి, నరేశ్, మైసయ్య, జంగయ్య, బాలరాజు తదితరులు పాల్గొని సాజిద్‌ను అభినందించారు.

# ప్రపంచ జనాభా దినోత్సవ అవార్డులు

**● అవార్డు అందుకున్న షాద్ నగర్ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ఓ డాక్టర్ విజయలక్ష్మి ● అవార్డు అందజేసిన రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి. వెంకటేశ్వర్ రావు**




షాద్ నగర్ డివిజన్లో పనిచేస్తున్న వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది వారి విధులలో రెగ్యులర్ గా పనిచేస్తూ, వారికి కేటాయించిన టార్గెట్ ను బాగా సాధించి, మంచిగా పనిచేసిన ఒక్కొక్క క్యాడర్ లో ఒక్కరికి ఎన్నిక చేసి వారికి ఉత్తమ అవార్డుల అందజేశారు. రంగారెడ్డి జిల్లా వైద్యాధికారి డాక్టర్ బి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో కామినేని ఆసుపత్రి ఆడిటోరియంలో ఏర్పాటుచేసిన ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలలో షాద్ నగర్ డివిజన్ లో ఉత్తమ అవార్డులు అందుకున్న వైద్యాధికారి డాక్టర్ నికిత కేశంపేట పి. హెచ్ సి, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగేశ్ పి. హెచ్. సి కొత్తూర్., బెస్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ గా జె .శ్రీనివాసులు షాద్నగర్ డివిజన్, బెస్ట్ పి హెచ్ ఎన్ లుదియా కొందుర్గు పి హెచ్ సి, బెస్ట్ హెల్త్ సూపర్వైజర్ గా చంద్రకళ చించోడు పి హెచ్ సి, ఫార్మసిస్టుగా రాజశేఖర్ నందిగామ పి. హెచ్.సి. బెస్ట్ స్టాఫ్ నర్స్ సునీత బూర్గుల పి. హెచ్.సి., బెస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ వెంకట ముని పిహెచ్సి బూర్గుల, బెస్ట్ ఏఎన్ఎం స్వప్న పి.పి యూనిట్ షాద్నగర్ మరియు బెస్ట్ ఆశ రాధిక నందిగామ పి. హెచ్.సి. అవార్డులు అందుకున్నారు

# భూమి కలిగిన ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరిగా చేసుకోవాలి

- రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారి డి. ఉష



భూములు ఉన్న ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఉష తెలిపారు. ఫార్మర్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను ఫరూక్ నగర్ మండల వెలిజర్ల రైతు వేదికలో పరిశీలించి రైతులతో మాట్లాడారు. భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా సూచించడం జరిగింది. రైతు ఆధార్ కార్డు మొబైల్ ఫోన్ తీసుకొని వచ్చి సంబంధిత వ్యవసాయ అధికారి లేదా వ్యవసాయ విస్తరణ అధికారి వద్ద రైతు రిజిస్ట్రేషన్ చేసుకోవాల్సిందిగా సూచించారు. ఇట్టి ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసుకోవడం వలన రాబోయే రోజుల్లో కేంద్ర పథకాలు రైతులకు వర్తిస్తాయని తెలపడం జరిగింది. **నాణ్యమైన విత్తనాల క్షేత్రస్థాయి పరిశీలన** అదేవిధంగా రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీ నుంచి మండలంలో రెవెన్యూ గ్రామానికి ముగ్గురు రైతులకు మూడు చొప్పున 108 వరి నాణ్యమైన విత్తనాలు(ఫౌండేషన్ సీడ్) మినీ కిట్స్ రూపంలో రైతులకు ఇవ్వడం జరిగింది. దీనిలో భాగంగా ఈరోజు కొండన్న గూడ గ్రామం నుండి వరి కేఎన్ఎం 1638 నాణ్యమైన విత్తన రకం ను వెంకటరెడ్డి పొలంలో క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలించడం జరిగింది. ఇట్టి పంట నుండి వచ్చిన విత్తనం ద్వారా రైతు స్వతహాగా విత్తనాన్ని తయారుచేసుకొని తోటి రైతులకు కూడా అమ్ముకోవడమే కాకుండా నాణ్యమైన విత్తనాన్నీ వాడటం ద్వారా కల్తీ విత్తనాన్ని అరికట్టగలము అని తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో షాద్నగర్ ఏ.డి.ఏ రమాదేవి, ఏవో టెక్నికల్ శోభారాణి, మండల వ్యవసాయ అధికారి నిశాంత్ కుమార్, వ్యవసాయ విస్తరణ అధికారులు గోవర్ధన్, తేజ్ కుమార్, మార్కెట్ డైరెక్టర్ సురేష్, రైతులు పాల్గొనడం జరిగింది..

# జనరిక్ మందులతో నాణ్యమైన చికిత్స లభ్యం

- మున్సిపల్ కమిషన్ సునీతా రెడ్డి
- షాద్ నగర్‌లో తెలంగాణ జనరిక్ ఫార్మసీ ప్రారంభం



జనరిక్ మందులు బ్రాండెడ్ మందుల వలెనే చురుకుగా పని చేస్తాయని షాద్ నగర్ మున్సిపల్ కమిషన్ సునీత అన్నారు. షాద్ నగర్ పట్టణంలోని రామకృష్ణ థియేటర్ పక్కన, కుంట బడి స్కూల్ లైన్ లో నూతనంగా ఏర్పాటుచేసిన తెలంగాణ జనరిక్ ఫార్మసీ మందుల దుకాణంను షాద్ నగర్ మున్సిపల్ కమిషనర్ సునీత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా షాప్ నిర్వాహకులు కమిషనర్ ను పూలమాల శాలువా తో సత్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ... జనరిక్ ఔషధాలను ప్రభుత్వం ఆమోదించిన తర్వాతే మార్కెట్‌లోకి వస్తాయని, వాటి భద్రత, నాణ్యత, సమర్థత బ్రాండెడ్ మందులతో సమానంగా ఉంటాయని అన్నారు. బ్రాండెడ్ మందుల ధరల కంటే జనరిక్ మందుల ధరలు తక్కువగా ఉంటాయని, ఇవి ప్రజలకు ఆరోగ్య సంరక్షణను మరింత అందుబాటులోకి తీసుకువస్తాయన్నారు. అదేవిధంగా నాణ్యమైన మందులను అందజేసి ప్రజల ఆదరణ పొందాలని కమిషనర్ నిర్వాహకులకు సూచించారు. జనరిక్ ఫార్మసీ ప్రారంభోత్సవంలో బీసీ సేన నియోజకవర్గం మహిళా నాయకురాలు వరలక్ష్మి, బీసీ సేన నియోజకవర్గ యువజన అధ్యక్షుడు పాలాది శ్రీనివాస్, మహిళ ప్రధాన కార్యదర్శి సౌజన్య, సహాయ కార్యదర్శి వసంత తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంత రోడ్డు రహదారులకు అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- పిల్లోనిగూడ గ్రామంలో 8కోట్ల 9లక్షల రూపాయలతో అభివృద్ధి పనులు
- నిర్మాణ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లతో కలసి శంకుస్థాపన



రంగా రెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పిల్లోనిగూడ గ్రామంలో 8కోట్ల 9లక్షల రూపాయలతో సి.ఆర్.ఆర్ నిధుల ద్వారా మంజూరైన పిల్లోనిగూడ నుంచి తిమ్మాపూర్ రైల్వే గేట్ మరియు నానాజీపూర్ కు బిటి రోడ్డు నిర్మాణ పనులకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ లతో కలసి శంకుస్థాపన చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ గారు,ఈ కార్యక్రమంలో శంషాబాద్ మాజీ జడ్పీటీసీ తన్వీ రాజు, కొత్తూర్ మండల పార్టీ అధ్యక్షుడు హరినాద్ రెడ్డి,కొత్తూర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, నేతలు శేఖర్ రెడ్డి,ప్రభాకర్, దయన్%శీ%ద్,దర్శన్, అందె మోహన్ ముదిరాజ్, బాలశౌరి రెడ్డి,చంద్రరెడ్డి, శ్రవణ్ గౌడ్,కిరణ్ గౌడ్,విజయ్ పాల్ రెడ్డి,ఎమ్మె సత్తయ్య, సురేష్ గౌడ్,శివ శంకర్ గౌడ్,జగన్,రాందాస్ నాయక్, శ్రీహరి, కొమ్ము కృష్ణ, జంగ నర్సింహులు, కుమారస్వామి గౌడ్,నర్శింలు నవీన్, సాయి, యదయ్య, బుచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిజమే లేకపోతే మీరంతా ఎక్కడ..?

- గిరిజన నేత మంగులాల్ నాయక్ ఆగ్రహం..
- జర్నలిస్ట్ కేపీని పరామర్శించిన షాద్ నగర్ గిరిజన సంఘం నాయకులు
- "జర్నలిస్ట్ కేపీ"కి పరామర్శ

జర్నలిజం తోనే నాయకుడు పుడతాడు.. జర్నలిజం తోనే పార్టీలు పుడతాయి.. అలాంటి జర్నలిస్టులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకునేది లేదని గిరిజన నాయకుడు మంగులాల్ నాయక్ హెచ్చరించారు. షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా కేపీని ఆయా పార్టీల గిరిజన నాయకులు శ్రీను, ఈశ్వర్ నాయక్ పరామర్శించారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఈ దాడికి పాల్పడిన వాళ్ళను మనుషులతో పోల్చలేమని అన్నారు. ఈ రోజున పత్రికల కన్నా సామాజిక మాధ్యమాల ప్రభావమే సమాజం మీద ఎక్కువగా ఉందని, నిజాన్ని నిర్భయంగా రాస్తే దాడులకు పాల్పడడం సిగ్గుచేటని ధ్వజమెత్తారు. నాయకులుగా, కుల సంఘాల ప్రతినిధులుగా జర్నలిస్టు కేపీ కి మాత్రమే కాదు.. ఎవరిపై ఇలాంటి



దుశ్చర్యలకు పాల్పడిన బుద్ధి చెప్తామని హెచ్చరించారు. దాడికి పాల్పడిన వ్యక్తులు వచ్చి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని, లేదంటే చర్యలు తీవ్రంగా ఉంటాయని అన్నారు. ప్రభుత్వాన్ని, పోలీసులను కోరేది ఒక్కటే.. ఈ ఘటనను వెలుగులోకి తెచ్చి నిందితులను కఠినంగా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. **కేపీ వాహనం దాడి ఘటనపై తక్షణమే స్పందించాలి..** **శ్రీను, సిపిఐ నేత** జర్నలిస్టు కేపీ వాహనం మీద దాడి కి పాల్పడడం అత్యంత హేయనీయమని సిపిఐ నేత శ్రీను అన్నారు. గతంలో, వర్తమానంలో జర్నలిస్టులపై దాడులు, హత్యలు జరుగుతూనే ఉన్నాయి. ఇది మంచి సంస్కృతి కాదు. ఉదయం 5 గంటల నుండి అర్ధరాత్రి 12 గంటల వరకు రాష్ట్రంలో ఎక్కడ ఏ సంఘటన జరిగినా క్షణాల్లో మన ముందు ఉంచే జర్నలిస్టుగా కేపీ ఎంతో గుర్తింపును తెచ్చుకున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ దాడి ఎందుకు జరిగింది.. ఏ ఉద్దేశంతో జరిగింది అన్నదానిపై పోలీసులు పూర్తిస్థాయిలో విచారించి తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలీసులు తక్షణ చర్యలు తీసుకునేలా ప్రభుత్వం ఒత్తిడి తీసుకురావాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు మా మద్దతు పూర్తిగా ఉంటుందని, వారి తరపున ఎలాంటి పోరాటం చేయడానికి అయినా తాము సిద్ధంగా ఉంటామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఈశ్వర్ నాయక్, గణేష్, శశిరాథోడ్, బంటి తదితరులు పాల్గొన్నారు..

# "కేపి"ని ఏం చేయలేక వాహనం ధ్వంసం చేస్తారా..

- దుండగుల తీరుపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం..
- షాద్ నగర్ పై కేపీ ముద్ర - బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజు గౌడ్
- ప్రజా సమయంలో ఇది అక్షరం పై దాడి
- పార్లమెంటరీ కాంగ్రెస్ నేత పురుషోత్తం రెడ్డి

నిజాలు నిర్భయంగా రాస్తూ వర్తమాన విషయాలను గడపగడపకు చేరేస్తున్న జర్నలిస్టు కేపిని ఏం చేయలేక అతని వాహనంపై దాడి చేయడం పిరికిపొంద చర్య అని కాంగ్రెస్ నాయకులు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కొందుర్గు మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్, కాంగ్రెస్ మహబూబ్ నగర్ పార్లమెంటరీ నాయకుడు పురుషోత్తం రెడ్డిలు అన్నారు.షాద్ నగర్ సీనియర్ జర్నలిస్ట్ ఖాజాపాషా కేపీ వాహనంపై దాడి నేపథ్యంలో గురువారం ఆయన ఇంటికి వెళ్లి మాట్లాడారు. ఆయనకు పూర్తిస్థాయిలో అండగా ఉంటామనీ ఈ సందర్భంగా ప్రకటించారు. **షాద్ నగర్ పై కేపి ముద్ర..** బాలరాజు గౌడ్ షాద్ నగర్ నియోజకవర్గ రాజకీయాలపై జర్నలిస్టుగా కేపీ ముద్ర చాలా ఉంది. ఉదయం లేవగానే వాట్సాప్ లో హలో షాద్ నగర్ లో ఏ వార్తలు వచ్చాయని ఆతృతగా ఎదురు చూస్తాం.



నిజాలు నిర్భయంగా రాయడం వల్లనే హలో షాద్ నగర్ కు, జర్నలిస్టుగా కేపీకి అంత పేరు వచ్చింది. నిజాలను ఓర్చుకోలేక కొందరు దాడులకు పాల్పడుతున్నారు, ఇది మంచి పద్ధతి కాదు.. దీనిని పూర్తిగా ఖండిస్తున్నాం. తమ కుటుంబాన్ని కూడా పక్కనపెట్టి ప్రజల కోసం పనిచేస్తున్న జర్నలిస్టులకు సహకారం చేయాలి తప్ప ఆస్తులను ధ్వంసం చేయడం దారుణం. కాంగ్రెస్ ప్రభుత్వం పత్రికా స్వేచ్ఛను ఇవ్వడంలో ముందుంటుంది. కెపికి పూర్తిస్థాయిలో పార్టీ తరఫున మేమంతా అండగా ఉంటాం. ఇలాంటి దాడులను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించం **.ప్రజాస్వామ్యంలో ఇది అక్షరంపై దాడి.. పురుషోత్తం రెడ్డి..** జర్నలిస్ట్ కేపీ వాహనంపై జరిగిన దాడి ప్రజాస్వామ్య దేశంలో అక్షరంపై జరిగిన దాడిగానే భావిస్తాం. ఈరోజు పాత్రికేయ వ్యవస్థ ఎలా పనిచేస్తుందో ప్రతి ఒక్కరం చూస్తున్నాం. విజ్ఞానం, రాజకీయం, సామాజిక సమస్యలు.. ఇలా ప్రతి అంశం మీద ప్రజలను చైతన్య పరుస్తూ పాత్రికేయ వృత్తి ముందుకు సాగుతుంది. అలాంటి జర్నలిస్టు కేపీ వాహనంపై దాడి పూర్తిగా చట్ట విరుద్ధం. దీనిపై తగిన చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ఏసీపీపై ఒత్తిడి తీసుకువస్తాం. షాద్ నగర్ నియోజకవర్గ పరిధిలో హలో షాద్ నగర్ అంటే ఒక బ్రాండ్. ఈ గ్రూపులో చేర్పించాలని చాలామంది మమ్ములను అడుగుతుంటారు. జిల్లా వ్యాప్తంగా తన గ్రూప్ ద్వారా పేరు తెచ్చుకున్న జర్నలిస్టు కేపీ రాస్తున్న అంశాలను చూసి తట్టుకోలేక కొందరు దుశ్చర్యకు పాల్పడుతున్నారు. అతడిని నేరుగా ఏం చేయలేక అతని ఆర్థిక వనరులను దెబ్బతీసే పనిలో ఉన్నారు. దీనిపై పోలీసు శాఖ స్పందించి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం.

# కొత్తూరు కాశన్న కుంట చెరువుకు మహర్దశ

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- మెయింటెనెన్స్ ఫండ్ నుండి 48 లక్షల రూపాయలతో పనులు ప్రారంభించిన ఎమ్మెల్యే

కొత్తూరు కాశన్నకుంటకు మహర్దశ లభించనుందని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రకటించారు. గురువారం చెరువు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే శంకర్ స్థానిక మున్సిపల్ చైర్పర్సన్ బాతుక లావణ్య తదితరులతో కలిసి కాశన్న కుంట చెరువును పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువు సుందరీకరణ పనులను అధికారులతో కలసి ప్రారంభించారు ఈ



కార్యక్రమంలో అధికారులు, ఏఈ రవీందర్ రెడ్డి, డీఈ ప్రతిమ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు హరినాథ్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ లావణ్య, నందిగామ మండల అధ్యక్షుడు జంగ నరసింహ, నందిగామ మాజీ ఎంపీటీసీ కొమ్ము కృష్ణ, కుమార్ గౌడ్, మాజీ సర్పంచ్ జగన్, సిద్దాపూర్ శేఖర్ రెడ్డి, కొత్తూరు నర్సింలు, ఎస్సీ సెల్ సురేందర్, అందె మోహన్, , ఎంపీటీసీ శ్రీశైలం,రాయికల్ శ్రీనివాస్, తుపాకుల శేఖర్, అంబటి ప్రభాకర్, కావలి కృష్ణ, లింగారెడ్డిగూడెం అశోక్, ముబారక్,సీతారాం, ప్రేమ్ నాయక్, అంబటి అంజి యాదవ్, మార్గం రాజేష్,కిట్టు, రాణా ప్రతాప్, శివ, అనిల్, శ్రీహరి, పాల్గొన్నారు..

# ఎంపీ అరుణమ్మకు శుభాకాంక్షలు తెలియజేసిన ధుష్యంత్ రెడ్డి,బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ...



ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టేటివ్ కమిటీ తెలంగాణ చైర్ పర్సన్ గా ఈ రోజు హాఖా భవన్ లో బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా హైదరాబాద్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన బిజెపి సీనియర్ నాయకులు విశ్వంత్ రెడ్డి బీజేవైఎం రాష్ట్ర నాయకులు వంశీకృష్ణ,బీజేవైఎం నాయకులు,విష్ణు వర్ధన్,కుమార్.

# ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు

- నిర్వహించిన వ్యవసాయ సహాయ సంచాలకులు మరిపెడ డివిజన్ విజయచంద్ర



**దంతాలపల్లి జులై 17:** గురువారం రోజు దంతాలపల్లి మండల వ్యవసాయ అధికారి వాహిని ఆధ్వర్యంలో దంతాలపల్లి మండల కేంద్రంలో వ్యవసాయ సహాయ సంచాలకులు మరిపెడ డివిజన్ విజయచంద్ర ఆకస్మికంగా ఫర్టిలైజర్ షాపులలో తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో భాగంగా వారు ఫర్టిలైజర్ షాపు యజమానులకు తగు సూచనలు తెలియపర్చారు.ఫర్టిలైజర్ స్టాక్ రిజిస్టర్ లను మెయింటెన్ చేసి, ఈపాస్ మిషన్ ద్వారా మాత్రమే ఎరువుల విక్రయం జరపాలని సూచించడం జరిగింది. వ్యవసాయ విస్తరణ అధికారి దీక్షిత్ పాల్గొన్నారు.

# హద్దుమీరుతున్న నేతల రాజకీయ భాష !

రాజకీయ నాయకుల విమర్శల్లో భాష హద్దు దాటుతోంది. హుందాగా ఉండాల్సిన వారు బజారు భాష మాట్లాడుతున్నారు. విమర్శల కోసం ఏదిపడితే అది మాట్లాడుతున్నారు. ముఖ్యంగా పదేళ్ల అధికారం వెలగబెట్టిన బిఆర్ఎస్ నేతలు, ఐదేళ్ల అధికారం వెలగబెట్టిన వైకాపా నేతలు ఇష్టానుసారంగా విమర్శలు చేస్తున్నారు. పత్రికలు, ఛానళ్లు కూడా వీటిని యదాతథంగా ప్రసారం చేస్తున్నాయి. నాయకుల విమర్శలు చేసే సమయంలో మాట్లాడే భాషపై ఆంక్షలు విధించాలి. లేకుంటే రానురాను అది పరిధి దాటి పోగలదు. మంత్రులుగా చేసిన వారు, ముఖ్యమంత్రులుగా చేసిన వారు సైతం భాషను పరిధి దాటి వినియోగిస్తు న్నారు. సన్నాసి, లుచ్ఛా లఫంగా, ఏం పీకుతావ్, రఫారఫా,సిగ్గులేదు... ఇలా అనేక రకాల పదాలు వాడుతున్నారు. కావాలనే అన్ని పదాలను ఇక్కడ ప్రస్తావించడం లేదు. తెలంగాణలో దాదాపు పదేళ్లు పాలన చేసిన కెసిఆర్ తెలంగాణ ఉద్యమంలో భాషను సాధనంగా చేసుకున్నారు. అధికారంలోకి వచ్చిన తరవాత మార్పు కనిపించింది. మధ్యలో కొంతకాలం మళ్లీ ఎదురుదాడి చేసే సమయంలో దుర్భాషను వాడారు. ఇప్పుడు బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులతో పాటు ఇతర నేతలు కూడా హద్దుమీరి మాట్లాడుతున్నారు. ఓ రకంగా చెప్పాలంటే కాంగ్రెస్ నేతలే కొంత సంయమనం పాటిస్తున్నారు. ఎపిలో జనగ్ ఆయన అనుచరులు కూడా ఇలాగే తెగించారు. ఇలాంటి భాష మాట్లాడితే ప్రజలు మెచ్చి అధికారం కట్టబెడతారని వారు భావిస్తున్నట్లుగా ఉంది. తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత కల్వకుంట్ల కుటుంబ సభ్యులంతా అధికారం అనుభవించారు. వారి చుట్టాలు, పక్కాలు, కులమైతే చాలన్నట్లుగా పదవులను చేపట్టారు. సంతోష్‌తో పాటు సమీప బంధువులు కూడా మంత్రి పదవుల నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు అనేక ఉన్నతస్థాయి నామినేటెడ్ పదవులు పొందారు. ఉద్యమం చేసి ప్రాణత్యాగాలు చేసిన 1400 మంది కుటుంబాలను, ఇతరులను ఉద్యమ నాయకుడు కెసిఆర్ గడ్డిపరకల్లా తీసి అవతల పడేశారు. ప్రొపెసర్ కోదండరామ్ లాంటి వారిని కూడా మర్చిపోయారు. జర్నలిస్టులను గంజిలో ఈగల్లాగా విసిరి పడేశారు. ఇప్పుడు అధికారం పోయేసరికి వారికి పిచ్చెక్కినట్లుగా ఉంది. అందుకే ఏడాదిన్నరకే నిత్యం రంకెలు వేస్తున్నారు. కాంగ్రెస్ మొత్తం ఏదో తప్పిదం చేసిందన్న భావనలో ఉచ్ఛనీచాలు మరచి విమర్శలు చేస్తున్నారు. ముఖ్యంగా కెటిఆర్ వాడుతున్న భాష జుగప్సాకరంగా ఉంది. ప్రత్యేక తెలంగాణ ఆవిర్భవించా క అధికారం చేబూనిన కల్వకుంట్ల కుటుంబం అసలు ప్రజలను మనుషులగా చూడలేదు. తెలంగాణను తమ సొంత జాగీరుగా భావించారు. ఆడిందే ఆటగా పాలన సాగించారు. అధికారంలో ఉండి లక్షలాది మంది ఉద్యమకారుల త్యాగాలను, ఆశయాలను తుంగలో తొక్కారు. అధికారాన్ని అడ్డంపెట్టుకుని తమ సామాజిక వర్గపు వారి సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. పోలీసులు,ఇతర అవినీతి అధికారుల అండదండలతో ప్రజాధనాన్ని, హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న వేలాది ఎకరాల భూములను కుటుంబ సభ్యులు, సమీప బంధువులు, కుటుంబానికి వత్తాసు పలికిన నాయకులకు పంచిపెట్టడం జరిగింది. కాళేశ్వరం మొదలు అనేక విషయాల్లో జరిగిన అవినీతి చూస్తుంటే ఎంతగా తెగించారా అని అర్థం అవుతోంది. ఎసిబి దాడులు, ఇడి విచారణలు, కొనసాగుతున్న దర్యాప్తులతో కళ్లు చెదిరిపోతున్నాయి. వందలకోట్లు అధికారులే వెనకేసుకుంటే ఇక అసలు నాయకులు ఎంత వెనకేసుకున్నారో ఊహించుకోవచ్చు. అంతెందుకు ఫార్మూలా కేసులో డబ్బులు నేరుగా దాటించిన కెటిఆర్ బరితెగించి మాట్లాడుతున్నారు. లొట్టపీసు కేసు అని అంటున్నారు. అంటే ఎంతగా డబ్బు మదం ఉంటే ఇలా మాట్లాడగలరో అర్థం చేసుకోవాలి. ఇలా లొట్టపీసు కేసు..ఏం పీక్కుంటారో పీక్కోండి అని అనడం ఎంతవరకు సబబో చెప్పాలి. ఎపిలో జగన్ కూడా ఇలాగే నా వెంట్రుక కూడా పీకలేరు అని అనడం చూశాం. ఇలా మంత్రులుగా, సిఎంగా చేసిన వ్యక్తులు మాట్లాడాల్సిన భాషేనా అని ప్రజలు నిలదీసే రోజులు తప్పకుండా వస్తాయి. రావాలి కూడా. అనేక ప్రభుత్వ శాఖలలో కుటుంబ సభ్యులు చేసిన అక్రమాలను ఒక్కొక్కటిగా వెలికితీస్తున్న అనేక దర్యాప్తుల విషయాలను సోషల్ మీడియా ప్రజలకు తెలియజేయడం తప్పు ఎలా అవుతుంది. తాము అధికారంలో ఉన్నప్పుడు ప్రజలపై మీడియా సంస్థలపై ప్రతిపక్షాలపై నిఘా, నియంత్రణ, అణచివేత కొనసాగిన విషయం కేటీఆర్ మర్చి పోయి ఉంటాడు. అందుకే అసహనంతో విమర్శలు చేసే క్రమంలో ఉచ్ఛనీచాలు మరచి మాట్లాడుతున్నారు. అధికారం ఉన్నప్పుడు తెలంగాణ నీళ్లు పంపిణీ చేసి రాయలసీమను రతనాల సీమను చేస్తామని ప్రకటించారు. ఇప్పుడేమో సిఎం రేవంత్ రెడ్డి బాబుకు నీళ్లు దానం చేశారని విమర్శలు చేస్తున్నారు. మేడిగడ్డమీద చర్చ పెడతామంటారు. సవాళ్లు విసరుతారు. నిజానికి ప్రభుత్వాలు, ప్రతిపక్షాలు ఉన్నవి సవాళ్లు విసరడానికా లేక పాలన సాగించడానికా అన్నది ప్రజలు చర్చించాలి. ఆనాటి ముఖ్యమంత్రి జగన్ రెడ్డిని కాళేశ్వరం ప్రారంభోత్సవానికి పిలవడం చూశాం. ఆయన ప్రమాణస్వీకారానికి అమరావతి వెళ్లి సంబురాలు చేసుకోవడం చూశాం. మంత్రి రోజా ఆహ్వానాన్ని అందుకొని నగరి సందర్శించి ఆతిథ్యం పుచ్చుకోవడం కూడా చూశాం. ఇవన్నీ మరచిపోయిన కెటిఆర్, హరీష్ రావులు ఇప్పుడు ఇష్టానుసరాంగా వ్యంగ్యాలు పలుకుతున్నారు. కేవలం ఒక కుటుంబం అధికారానికి, అక్రమాస్తుల కోసం, అహంకారానికి మాత్రమే తెలంగాణ సాధించామా అన్న బాధ కలుగుతోంది. ఇకనైనా తెలంగాణ ప్రజల భాషను, నిజాయితీ, సంస్కృతి, మంచితనం పాటిస్తే మంచిది. జగన్ కూడా తనతండ్రి వైఎస్ లాగా హుందాగా ఉండడం నేర్చుకోవాలి. భాషను తిట్టడానికి ఉపయోగించరాదు. ఇరుపార్టీల నేతలు హుందాగా ప్రతిపక్ష బాధ్యతలు నెరవేర్చాలి. ప్రభుత్వ తప్పులను ఎత్తి చూపాలి. ప్రజలకు మేలుచేసేలా చర్యలు ఉండాలి. ప్రతిపక్ష పాత్రను క్రమశిక్షణతో,బాధ్యతగా నిర్వహి ంచినప్పుడే ప్రజలు ఆదరిస్తారని గుర్తించి మసలుకుంటే మంచిది.

## బిసి ఆర్డినెన్స్‌పై కవిత సంచలన వ్యాఖ్యలు

**• ఇది ముమ్మాటికీ ఆమోదయోగ్యమేనని ప్రకటన • న్యాయనిపుణులుతో చర్చించే వ్యాఖ్యానిస్తున్నట్లు వెల్లడి • బిఆర్ఎస్ వాళ్లు బిసి ఆర్డినెన్స్‌పై మొహం చాటేశారని విమర్శలు • తీన్మార్ మల్లన్న విమర్శలను ఖండించకపోవడంపై ఆగ్రహం**



**హైదరాబాద్,జూలై17:** బీఆర్ఎస్ పార్టీకి ఎమ్మెల్సీ కవిత ఊహించని షాక్ ఇచ్చారు. ఇంటిపార్టీపై కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రభుత్వం తీసుకొచ్చిన ఆర్డినెన్స్ కరెక్టే అని.. బీఆర్ఎస్ వాళ్ళు ఆర్డినెన్స్ వద్దని చెప్తున్నారు.. అది తప్పు అని కీలక వ్యాఖ్యలు చేశారు. బీఆర్ఎస్ వాళ్ళు మెల్లగా తన దారికి రావాల్సిందే అని చెప్పారు. తాను న్యాయపరంగా అందరినీ సంప్రదించే కాంగ్రెస్ తెచ్చిన ఆర్డినెన్స్‌ను సమర్థిస్తున్నానని చెప్పుకొచ్చారు. ఇందుకోసం వారు నాలుగు రోజులు టైం తీసుకుంటారేమో అంతే అంటూ ఘాటుగా వ్యాఖ్యానించారు. 2018 చట్ట సవరణ చేసి ఆర్డినెన్స్ తేవడం సబబే అని రేవంత్ సర్కార్ కు బహిరంగ మద్దతును ప్రకటించారు. న్యాయనిపుణులతో చర్చించిన తర్వాతే ఆర్డినెన్స్‌కు తాను మద్దతు ఇస్తున్నట్లు చెప్పారు. తనపై తీన్మార్ మల్లన్న చేసిన కామెంట్స్ కు బీఆర్ఎస్ పార్టీ రియాక్ట్ కాలేదని.. దానిని వాళ్ల విజ్ఞతకే వదిలేస్తున్నానని అన్నారు. హైదరాబాద్ లోని తన నివాసంలో మీడియా చిట్ చాట్ లో ఎమ్మెల్సీ కవిత ఈ వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికే ఎమ్మెల్సీ కవిత, కేటీఆర్ మధ్య దూరం పెరుగుతున్నట్లు కనిపిస్తోంది. అన్నాచెల్లాల మధ్య గ్యాప్ రావడానికి కారణాలు ఏంటి అనేది ఇప్పటికి ఇంకా తెలియరాలేదు. ఇదిలా ఉంటే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్న కేటీఆర్.. కవితకు షాక్ ఇచ్చారు. తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం ఇంఛార్జ్‌గా ఉన్న కవిత స్థానంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ నియమించారు. కేటీఆర్ తీసుకున్న ఈ నిర్ణయం గులాబీ పార్టీలో, రాజకీయ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కవితకు పార్టీలో, అనుబంధ సంఘాల్లోనూ ప్రాధాన్యం తగ్గుతోందంటూ సామాజిక మాధ్యమాల్లో విస్తృత ప్రచారం జరుగుతోంది. తాజాగా ఎమ్మెల్సీ కవిత.. బీఆర్ఎస్ పార్టీపై చేసిన ఆరోపణలతో ఆ పార్టీకి, ఆమెకు దూరం పెరిగినట్లు కనిపిస్తోంది. అన్నపై ఉన్న కోపంతో కవిత ఈ వ్యాఖ్యలు చేశారనే చర్చ రాష్ట్ర రాజకీయాల్లో జోరందుకుంది. తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలపై బిఆర్ఎస్ నేతలు స్పందించకపోవడమనేది దారుణమని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. ఈ విషయం బిఆర్ఎస్ నేతల విజ్ఞతకే వదిలివేస్తున్నానని, తన దారికి భారత రాష్ట్ర సమితి నేతలు రావాల్సిందేనని స్పష్టం చేశారు. న్యాయ నిపుణులతో చర్చించిన తరువాతనే బిసి రిజర్వేషన్ ఆర్డినెన్స్ ఒక నిర్ణయానికి వచ్చామన్నారు. రెండు బిల్లులు పెట్టాలని తొలుత డిమాండ్ చేసింది కూడా తానేనని తెలియజేశారు. బనకచర్లపై చర్చకు వెళ్లనని సిఎం రేవంత్ రెడ్డి మేకపోతు గాంభీర్యం ప్రదర్శించారని, బుధవారం ఢిల్లీ సమావేశంలో ఎజెండాలో మొదటి అంశమే బనకచర్ల అని పేర్కొన్నారు. బనకచర్లపై చర్చే జరగలేదని రేవంత్ రెడ్డి బుకాయించడం మంచి పద్ధతి కాదని హితవు పలికారు. ఎపి, తెలంగాణ ముఖ్యమంత్రుల మధ్య బనకచర్ల ప్రాజెక్టుపై చర్చలు జరిపారని తెలియజేశారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే గోదావరి జలాలు హక్కులు తెలంగాణ రాష్ట్రం కోల్పోతుంద న్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిలు గోదావరి జలాలను ఎపి సిఎం చంద్రబాబు నాయుడు చేతిలో పెట్టారని దుయ్యబట్టారు. బనకచర్లతో తెలంగాణకు జరుగుతున్న నష్టం గురించి చెప్పడం లేదని కవిత చురకలంటించారు. బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తే తెలంగాణ ఏడారిగా మారే అవకాశం ఉందన్నారు. తెలంగాణ హక్కులను చంద్రబాబు నాయుడు కాళ్ల దగ్గర తాకట్టు పెట్టారని, దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పరిపాలించే హక్కులేదని, తక్షణమే రాజీనామా చేయాలని కవిత డిమాండ్ చేశారు. గోదావరి రివర్ మెనేజ్‌మెంట్ బోర్డు హైదరాబాద్‌లో ఉంటే కృష్ణా రివర్ మెనేజ్‌మెంట్ విజయవాడలో ఉంటుందని విభజన చట్టంలో ఉందని చెప్పారు. రెండు నదులకు సంబంధి ంచిన బోర్డు విషయంలో రేవంత్ రెడ్డి చేసిందేమీ లేదని చురకలంటించారు. మన భూభాగంలో ఉన్న నాగార్జున సాగర్ ప్రాజెక్ట్ రిపేర్లు తెలంగాణ ప్రభుత్వం చేయాలని, ఎపి భూభాగంలో ఉన్న శ్రీశైలం ప్రాజెక్ట్ రిపేర్లు చంద్రబాబు ప్రభుత్వం చేయాలని విభజన చట్టంలో ఉందన్నారు. నదులు అనుసంధానం విషయంలో కమిటీలు ఉన్నాయని, ఇప్పుడు కొత్తగా తీసుకొచ్చింది ఏమీ లేదని కవిత మండిపడ్డారు.




## బీహార్‌లో నితీష్ ఉచిత వల

**• 125 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఆఫర్**

**పాట్నా,జూలై17:** బీహార్ అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతుండటంతో నితీష్ ప్రభుత్వం ఓటర్లపై ఉచితాల వలను ప్రయోగించింది. ప్రజలకు 125 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని గురువారం ప్రకటించారు. మొదటి నుండి రాష్ట్రవ్యాప్తంగా తక్కువ ధరలకు విద్యుత్‌ను అందిస్తున్నాము. ఇప్పుడు ఆగస్ట్ 1 నుండి అంటే జులై బిల్లు నుండే రాష్ట్రంలోని గృహ వినియోగదారులు 125 యూనిట్ల విద్యుత్ వరకు ఎలాంటి నగదు చెల్లించాల్సి అవసరం లేదు. దీంతో రాష్ట్రంలోని మొత్తం 1.67కోట్ల కుటుంబాలకు ప్రయోజనం చేకూరుతుందని ఎక్స్‌లో పేర్కొన్నారు. రాబోయే మూడేళ్లలో గృహాల పైకప్పులపై లేదా ప్రభుత్వ స్థలాల్లో సౌరవిద్యుత్ ఎ÷–లాంట్లను ఏర్పాటు– చేయాలని నిర్ణయించామని పేర్కొన్నారు. కుటీ–ర్ జ్యోతి పథకం కింద అత్యంత పేద కుటు–ంబాలకు, సౌరవిద్యుత్ ఎ÷–లాంట్లకు అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని, మిగిలిన వారికి ప్రభుత్వం తగిన మద్దతును అందిస్తుందని తెలిపారు. అంటే గృహ వినియోగదారులు ఇకపై 125 యూనిట్ల వరకు విద్యుత్ కోసం ఎటు–వంటి ఖర్చు భరించాల్సిన అవసరంలేదని, రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలో 10,000 మెగావాట్ల వరకు సౌరశక్తి అందుబాటు–లో ఉంటుందని అన్నారు. తాము అధికారంలోకి వస్తే 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తామని రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్‌జెడి) నేత, మాజీ డిప్యూటీ– సిఎం తేజస్వీయాదవ్ ప్రకటించిన సంగతి తెలిసిందే. తమ నేత 200 యూనిట్ల వరకు విద్యుత్ ఉచితమని ప్రకటించడంతో బీహార్ సిఎం నితీష్‌కుమార్ దిగిరావాల్సి వచ్చిందని ఆర్‌జెడి అధికార ప్రతినిధి శక్తి సింగ్ యాదవ్ ఏద్దేవా చేశారు.

## కాళ్ల పారాణి ఆరక ముందే కాటికి



ఆధునికంగా ప్రపంచంలో ఎన్నో వినూత్న మార్పులు సంతరించుకుంటున్నా, సాంకేతికంగా, వైజ్ఞానికంగా అద్భుతమైన ఆవిష్కరణలు వెలుగులోకి వస్తున్నా సంప్రదాయ మూఢాచారాలు కుటుంబాల్లో పెనవేసుకుంటున్నాయి. కన్యాశుల్కం అన్న దురాచారం వందేళ్ల క్రితం ఉండేది. కాసులకు కక్కుర్తిపడి పండు ముదుసలికి ముక్కుపచ్చలారని బాలికను ఇచ్చి పెళ్లి చేసేవారు. ఆ విధంగా వృద్ధుడైన వరుడు అప్పగించే కట్నాలు, కానుకలు తమ ఆస్తులుగా బాలిక తల్లిదండ్రులు సంతోషపడేవారు. ఎలాగోలా ఆ దురాచారం సమసిపోయినా, వరకట్న దురాచారం మాత్రం ఇంకా జీవిస్తుండటం అత్యంత శోచనీయం. కాళ్ల పారాణి ఆరకుండానే అత్తింటి ఆరళ్లు, వరకట్న వేధింపులు పీడిస్తున్నాయి. ఈ వేధింపుల కారణంగా వధువు కన్నవారు నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారు. తెలంగాణలో ఎక్కువగా రంగారెడ్డి, మేడ్చల్, మల్కాజిగిరి జిల్లాల్లోనే వరకట్న వేధింపు కేసులు నమోదవుతున్నాయి. హైదరాబాద్‌లో వరకట్న మరణాలు 2023లో 11 ఉంటే, గత ఏడాది 2024 లో 12కు చేరాయి. ఈ ఏడాది గత ఐదు నెలల్లో ఆరుకు పైగా చోటుచేసుకోవడం గమనార్హం. కెపిహెచ్‌బి కాలనీకి చెందిన ప్రైవేట్ ఉద్యోగికి ఖమ్మం జిల్లా యువతితో వివాహమైంది. కొద్ది రోజులకే వరుని కిరాతకం బయటపడింది. మరో రూ. 10 లక్షలు కావాలని భార్యను వేధించి, హింసించేవాడు. ఈ సంగతి తెలిసి ఎలాగోలా తర్వాత ఇస్తామని అత్తింటివారు హామీ ఇచ్చినా వేధింపులు ఆగలేదు. చివరకు ఆమె ఆత్మహత్య చేసుకోక తప్పలేదు. అగ్నిసాక్షిగా వివాహం చేసుకున్న అర్ధాంగి వైద్య ఖర్చులకు కూడా కొందరు భర్తలు లెక్కలు కడుతున్నారు. కిడ్నీ సమస్య లేదా గుండె జబ్బులు ఏవైనా వస్తే అవి నయం అయ్యేవరకు పుట్టింటి వద్దనే ఉండాలని బలవంతంగా పంపించేస్తున్నారు. ఆడపిల్ల పుట్టగానే భవిష్యత్తుకు కావాల్సిన డబ్బు పుట్టింటినుంచి తీసుకు రావాలని కొందరు భర్తలు తీవ్ర ఒత్తిడి చేస్తున్నారని కూడా ఫిర్యాదులు అందుతు న్నాయని పోలీసులు చెబుతున్నారు. ఈ పరిస్థితి ఒక్క తెలంగాణ లోనే కాదు దేశం మొత్తం మీద కనిపిస్తోంది. దేశంలో గత మూడు నెలలుగా వరకట్నం చావులు ధారావాహికంగా కొనసా గాయి. ఉత్తరప్రదేశ్‌లోని అలిగఢ్‌లో కాల్చిన ఇనుపకడ్డీ శరీరం నిండా వాతలు పెట్టడంతో ఓ వివాహిత చనిపోయింది. రోజూ వరకట్నం కోసం ఆమె వేధింపులకు గురయ్యేదని ఆమె తల్లిదండ్రులు చెప్పారు. ఉత్తరప్రదేశ్‌లోని పిలిభిత్‌లో అత్తవారు కోరినంత వరకట్నం ఇవ్వలేదని కోడలిని సజీవ దహనం చేశారు. ఛండీగఢ్‌లో నవవధువు వరకట్నం వేధింపుల కారణంగా ఆత్మహత్య చేసుకుంది. తమిళనాడులోని పొన్నేరి సమీపాన పెళ్లైన నాలుగు రోజులకే వరకట్నం వేధింపులకు నవవధువు ఆత్మహత్య చేసుకుంది. తమిళనాడులోని తిరుప్పూర్‌లో పెళ్ళైన రెండు నెలలకే వరకట్నం వేధింపులకు బలి అయింది. ఈ కేసులన్నీ వరకట్న దురాచారం దేశంలో ఇంకా కొనసాగుతోందనడానికి ఉదాహరణ. నేషనల్ క్రైమ్ రికార్డ్ బ్యూరో ప్రకారం 2017 నుంచి 2022 మధ్యకాలంలో ఏటేటా సరాసరిన 7000 వరకట్నం చావుల కేసులు నమోదయ్యాయి. ఇవి కేవలం నమోదైన కేసులే. నమోదుకాని సంఘటనలు ఇంకా ఎన్నో ఉంటాయి. దర్యాప్తు పూర్తయినా, ఛార్జిషీట్లు దాఖలైనా, కోర్టుకు చేరే కేసుల్లో శిక్షపడినవి కొన్ని మాత్రమే. మిగతావి కోర్టు ప్రక్రియల్లో ఇరుక్కుంటున్నాయి. లేదా ఎత్తివేయడం జరుగుతోంది. ఎందుకంటే ఆ కేసులు ఉపసంహరించుకోవడమో లేక రాజీపడడమో జరుగుతోంది. లేదా వ్యాజ్యం సంప్రదింపులతో ముగిసిపోతుంది. కొన్ని కేసుల్లో నిందితుడు సరైన సాక్ష్యం లేక విడుదలవుతున్నాడు. ఏటా సరాసరిన 6500 కేసులు విచారణ అవుతున్నాయి. వీటిలో 100 కేసుల్లో మాత్రమే శిక్షలు పడుతున్నాయి. మిగతా 90% కోర్టులో పెండింగ్‌లో ఉంటున్నాయి. మిగతావి పరిశీలిస్తే కొంతమంది దోషులు విడుదలైపోతున్నారు. కొన్ని కేసులు విచారణకు ముందే ఉపసంహరింపబడుతున్నాయి. మరికొన్ని క్వాష్ అవుతున్నాయి. 20122017 మధ్యకాలంలో దేశంలో సంభవించిన 6100 హత్య ల్లో వీటివెనుక ప్రధానంగా వరకట్నం దురాచారమే కనిపిస్తోంది. వీటిలో 60% హత్యలు పశ్చిమ బెంగాల్, ఒడిశా, బీహార్‌లోనే నమోదయ్యాయి. ఈ మూడు రాష్ట్రాలతోపాటు జారండ్, ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్, హర్యానా, కేసుల్లో 80% వరకట్నం మరణాల కేసులే 201722 లో నమోదయ్యాయి. దేశంలో 19 నగరాలనుంచి లభ్యమైన డేటాలో వరకట్నం మరణాల కేసుల్లో 30% ఢిల్లీలోనే నమోదయ్యాయి. దేశంలోని ఏ నగరంలో కన్నా ఢిల్లీలోనే ఈ కేసులు ఎక్కువగా నమోదయ్యాయి.

# ఆండ్రీ రస్సెల్ సంచలన నిర్ణయం

● అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై ● సిరీస్ మధ్యలో రిటైర్మెంట్ ప్రకటన



వెస్ట్ ఇండీస్ ఆల్ రౌండర్ ఆటగాడు ఆండ్రీ రస్సెల్ అంతర్జాతీయ క్రికెట్‌కు గుడ్‌బై చెప్పేశాడు. ఆస్ట్రేలియాతో జరిగే టీ20 సిరీస్ తర్వాత ఆట నుంచి తప్పుకోనున్నాడు. జులై 21 నుంచి వెస్టిండీస్, ఆస్ట్రేలియా మధ్య 5 మ్యాచ్‌ల టీ20 సిరీస్ ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో ఆండ్రీ రస్సెల్‌ను ఎంపిక చేశారు. అయితే అతను సిరీస్ మధ్యలోనే రిటైర్మెంట్ తీసుకుంటాడు.రస్సెల్ రెండో మ్యాచ్ తర్వాత రిటైర్మెంట్ తీసుకుంటాడు. సిరీస్‌లో రెండో మ్యాచ్ జులై 23న జమైకాలోని సబీనా పార్క్ కింగ్‌స్టన్‌లో జరుగుతుంది. ఈ మ్యాచ్ రస్సెల్ చివరి అంతర్జాతీయ మ్యాచ్ అవుతుంది.37 ఏళ్ల ఆండ్రీ రస్సెల్ 2010లో అంతర్జాతీయ క్రికెట్‌లోకి అడుగుపెట్టాడు, నవంబర్ 15న శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో తన తొలి, ఏకైక టెస్ట్ మ్యాచ్ ఆడాడు. ఆరు నెలల తర్వాత 2011లో రస్సెల్ టీ20, వన్డేల్లోకి అరంగేట్రం చేశాడు.ఆండ్రీ రస్సెల్ వన్డేల్లో 4, టీ20ల్లో 3 అర్ధ సెంచరీలు సాధించాడు. వన్డేల్లో అతని అత్యుత్తమ స్కోరు 92 నాటౌటు, ఇది ఒక రికార్డు. రస్సెల్ ఇన్నింగ్స్ వన్డేలలో తొమ్మిదో స్థానంలో బ్యాటింగ్ చేసిన ఏ ఆటగాడికైనా అత్యధిక స్కోరు ఇదే. .వచ్చే ఏడాది టీ20 ప్రపంచకప్ జరగనుంది, దీనికి భారత్, శ్రీలంక ఆతిథ్యం ఇవ్వనున్నాయి. రస్సెల్ దానికంటే ముందే రిటైర్మెంట్ తీసుకోబోతున్నాడు. అతను తన కెరీర్‌లో 2 సార్లు ప్రపంచ కప్ గెలిచిన జట్టులో భాగమయ్యాడు. వెస్టిండీస్ 2012, 2016లో టీ20 ప్రపంచకప్‌ను గెలుచుకుంది, రెండింటిలోనూ ఆండ్రీ రస్సెల్ కీలక పాత్ర పోషించాడు. 2016 సెమీ-ఫైనల్‌లో అతను టీమ్ ఇండియాపై 20 బంతుల్లో 43 పరుగులు చేశాడు. ఫైనల్‌లో ఇంగ్లండ్‌పై 4 ఓవర్లలో కేవలం 21 పరుగులు మాత్రమే ఇచ్చాడు.

# ప్లేయర్లను బోర్డు సరిగ్గా పట్టించుకోవడం లేదు

**వెస్టిండీస్‌పై ఫ్రాంచైజీ క్రికెట్ ఎఫెక్ట్ పడింది**
**వెస్టిండీస్ జట్టు మాజీ క్రికెటర్ బ్రియన్ లారా**



ప్రపంచ క్రికెట్‌లో వెస్టిండీస్ జట్టు ఒకప్పుడు భీకరంగా ఉండేది. కరీబియన్ జట్టుతో మ్యాచ్ అనగానే ప్రత్యర్థులు బెంబేలెత్తిపోయేవారు. కానీ, ప్రస్తుతం విండీస్ క్రికెట్ జట్టు పరిస్థితి పూర్తి భిన్నంగా తయారైంది. అది రోజురోజుకూ పతనమవుతోంది. రీసెంట్‌గా ఆస్ట్రేలియాతో జరిగిన టెస్టు మ్యాచ్‌లో 27 పరుగులకే ఆలౌట్ అవ్వడం దీనికి ఓ ఉదాహరణ. అయితే దీనిపై ఆ జట్టు మాజీ క్రికెటర్ బ్రియన్ లారా స్పందించాడు. జట్టు ఇలా అయిపోవడానికి విండీస్ క్రికెట్ బోర్డే ప్రధాన కారణం అని అన్నాడు. ప్లేయర్లను బోర్డు సరిగ్గా పట్టించుకోవడం లేదని, అందుకే 30 ఏళ్లలోపు ఉన్నవాళ్లు సైతం రిటైర్ అవుతున్నారని అన్నాడు. టాలెంట్ ఉన్న వాళ్లను దేశం కోసం ఆడేలా చేయడంలో బోర్డు విఫలమైందని పేర్కొన్నాడు. ఈ విషయంలో భారత్, ఇంగ్లాండ్, ఆస్ట్రేలియా క్రికెట్ బోర్డులను చూసి నేర్చుకోవాలని ఫైర్ అయ్యాడు.అంతేకాకుండా వెస్టిండీస్ క్రికెట్ పతనానికి ఫ్రాంచైజీ లీగ్‌లే కారణం అని ఆరోపించాడు. భారీగా ఫీజు చెల్లిస్తున్నందున తమ ఆటగాళ్లు జాతీయ జట్టుకు ఆడడం కంటే ఐపీఎల్, బిగ్ బాష్ వంటి ఫ్రాంచైజీ లీగ్‌ల్లో ఆడేందుకే ప్రాధాన్యం ఇస్తున్నారని అన్నాడు. ఈ కారణంగా తమ ఆటగాళ్లు అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలుకుతున్నారని పేర్కొన్నాడు. ఇందుకు 29ఏళ్ల పూరన్ ఇటీవల కెరీర్‌కు రిటైర్మెంట్ ప్రకటించడమే ఉదాహరణగా చెప్పాడు.“కెరీర్‌లో తమకు నచ్చిన నిర్ణయం తీసుకునే ఆటగాళ్లు చాలా అనేకం ఉన్నారు. ఇందులో నికోలస్ పూరన్ లాంటి టాలెంటెడ్ క్రికెటర్లూ ఉన్నారు. అతడు 29 ఏళ్లకే అంతర్జాతీయ క్రికెట్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. పూరన్ ఎందుకిలా చేశాడో అందరికీ తెలుసే. ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం ఆరుదాకా ఫ్రాంచైజీ లీగ్‌లు ఉన్నాయి. ఇవన్నీ తమ ప్లేయర్లకు భారీగా ఫీజు చెల్లిస్తున్నాయి” అని లారా రీసెంట్‌గా ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడాడు. అయితే ఈ పరిస్థితికి విండీస్ బోర్డే కారణం అని లారా అన్నాడు కాగా, 29ఏళ్ల పూరన్ రీసెంట్‌గా ఇంటర్నేషనల్ క్రికెట్‌కు రిటైర్మెంట్ ప్రకటించి ఆశ్చర్యపర్చాడు. టీ20 స్టార్ గా పేరున్న పూరన్ పొట్టి ఫార్మాట్‌లో 106 టీ20ల్లో 2275 పరుగులు చేశాడు. 61 వన్డేల్లో 1,983 రన్స్ సాధించాడు. ఇందులో 3 సెంచరీలు, 11 హాఫ్ సెంచరీలున్నాయి. అయితే 2026లో టీ20 వరల్డ్‌కప్ నేపథ్యంలో పూరన్ రిటైర్మెంట్ ఇవ్వడం విండీస్ జట్టుకు తీవ్ర నష్టం అని చెప్పవచ్చు.

# తుది జట్టులో జస్‌ప్రీత్ బుమ్రా ఉండాలి

**- నాలుగో టెస్టులో బుమ్రా కీలకం: మాజీ క్రికెటర్ దీప్ దాస్‌గుప్తా**



ఇంగ్లండ్‌తో నాలుగో టెస్ట్‌లో టీమిండియా విజయం సాధించాలంటే తుది జట్టులో జస్‌ప్రీత్ బుమ్రా ఉండాలని మాజీ క్రికెటర్ దీప్ దాస్‌గుప్తా అన్నాడు. ఈ మ్యాచ్ గెలవడం భారత్‌కు కీలకమని, బుమ్రా లేకుండా బరిలోకి దిగడం సరైన నిర్ణయం కాదన్నాడు. ఐదు టెస్ట్‌ల అండర్సన్-సచిన్ ట్రోఫీలో టీమిండియా 1-2తో వెనుకంజలో నిలిచింది. లార్డ్స్ వేదికగా జరిగిన మూడో టెస్ట్‌లో టీమిండియా 22 పరుగుల తేడాతో ఓటమిపాలైంది. టెయిలెండర్స్ సాయంతో ఆఖరి సెషన్ వరకు రవీంద్ర జడేజా చేసిన పోరాటం వృథా అయ్యింది. అయితే వర్క్‌లోడ్ మేనేజ్‌మెంట్‌లో భాగంగా బుమ్రా మరో మ్యాచ్ మాత్రమే ఆడాల్సి ఉంది.ఈ సిరీస్‌కు ముందే బుమ్రా మూడు మ్యాచ్‌లు మాత్రమే ఆడుతానని చెప్పాడు. ఈ క్రమంలోనే అతను రెండో టెస్ట్‌కు దూరంగా ఉన్న బుమ్రా.. మూడో టెస్ట్‌తో రీఎంట్రీ ఇచ్చాడు. నాలుగో టెస్ట్‌కు బుమ్రా దూరమవుతాడనే ప్రచారం జరుగుతుంది. అయితే నాలుగో టెస్ట్‌లో బుమ్రా ఖచ్చితంగా ఆడించాలని దీప్ దాస్ గుప్తా సూచించాడు. నాలుగో టెస్ట్‌కు 8 రోజుల విశ్రాంతి లభించిందని, రికవరీ అయ్యేందుకు బుమ్రాకు ఈ విశ్రాంతి సరిపోతుందని చెప్పాడు. ‘నాలుగో టెస్ట్‌లో జస్‌ప్రీత్ బుమ్రా ఆడాలంటే ఖచ్చితంగా ఆడాల్సిందే.

# అదరగొట్టిన భారత మహిళల జట్టు



## ఇంగ్లాండ్‌తో తొలి వన్డేలో విజయం

సౌథాంప్టన్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన తొలి వన్డేలో భారత మహిళల జట్టు అదరగొట్టింది. నాలుగు వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఇంగ్లాండ్‌పై తొలి టీ20 సిరీస్‌ను 3-2 తేడాతో ఇప్పటికే నెగ్గిన టీమ్‌ఇండియా, ఇప్పుడు అదే జోష్‌లో తొలి వన్డేలో రాణించింది.అలా మూడు వన్డేల సిరీస్‌లో భారత్ శుభారంభం చేయగా, తొలి వన్డే ఆసక్తికరంగా సాగింది. హర్మన్‌సేన ఆతిథ్య జట్టును చిత్తు చేసింది. అయితే తొలుత టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న ఇంగ్లాండ్ నిర్ణీత 50 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 258 పరుగులు చేసింది.బర్త్ డే గర్ల్ సోఫియా డంక్లీ (83: 92 బంతుల్లో 9 ఫోర్లు), డేవిడ్‌సన్ రిచర్డ్స్ (53) అర్ధశతకాలతో రాణించారు. దీంతో ఆ జట్టు స్కోరు 250 దాటింది. క్రాంతి గౌడ్ (2/55), స్నేహ్ రాణా (2/31) ప్రత్యర్థి జట్టును కట్టడి చేశారు. తెలుగమ్మాయి శ్రీచరణి ఒక వికెట్ తీసింది. అమన్‌జోత్ కౌర్ మరో వికెట్ తీసింది.అనంతరం బ్యాటింగ్‌కు దిగిన భారత జట్టు 48.2 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. దీప్తి శర్మ (62లి: 64 బంతుల్లో 3 ఫోర్లు, ఒక సిక్స్) చెలరేగింది. తన మెరుపు ఇన్నింగ్స్‌తో ఆకట్టుకుంది. జెమీమా రోడ్రిగ్స్ (48: 54 బంతుల్లో 5 ఫోర్లు) అదరగొట్టింది. కానీ అర్ధశతకం మిస్ చేసుకుంది.వికెట్‌కు 90 పరుగులు జోడించిన దీప్తి శర్మ, జెమీమా రోడ్రిగ్స్ (48) జట్టును విజయపథంలో నడిపించారు. ప్రతీకా రావల్ (36), స్మృతి మంధాన (28), హర్లీన్ డియోల్ (27), హర్మన్ ప్రీత్ కౌర్ (17), రిచా ఘోష్ (10), అమన్‌జోత్ కౌర్ (20లి: 14 బంతుల్లో 3 ఫోర్లు) పరుగులు చేశారు. ఇంగ్లాండ్ బౌలర్లలో ఛార్లెట్ డీన్ 2, లారెన్ బెల్, సోఫీ ఎకెల్‌స్టోన్, లారెన్ ఫైలర్ ఒక్కో వికెట్ తీశారు. తొలి వన్డేలో విజయంతో విజయంతో మూడు వన్డేల సిరీస్‌లో భారత్ 1-0తో ఆధిక్యం సాధించింది. లక్ష్య ఛేదనలో టీమిండియాకు ఆశించిన శుభారంభం దక్కలేదు. దూకుడుగా ఆడే ప్రయత్నంలో స్మృతి మంధాన(28) కీపర్ క్యాచ్‌గా వెనుదిరిగింది. దాంతో తొలి వికెట్‌కు 48 పరుగుల భాగస్వామ్యమే నమోదైంది. ఆ తర్వాత ప్రతీకా రావల్ ఔటవ్వగా, హర్లీన్ డియోల్ వెనువెంటనే వెనుదిరిగారు. కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్(17) తన వైఫల్యాన్ని కొనసాగించింది. దాంతో భారత్ 124 పరుగులకే 4 వికెట్లు కోల్పోయి కష్టాల్లో పడింది. ఈ పరిస్థితుల్లో జెమీమాతో కలిసి దీప్తి శర్మ జట్టును ఆదుకుంది. ఈ క్రమంలో దీప్తి శర్మ 52 బంతుల్లో హాఫ్ సెంచరీ పూర్తి చేసుకోగా.. జెమీమా తృటిలో హాఫ్ సెంచరీ చేజార్చుకుంది. దాంతో ఐదో వికెట్‌కు నమోదైన 90 పరుగుల భాగస్వామ్యానికి తెరపడింది. ఆ వెంటనే రిచా ఘోష్(10) కూడా ఔటవ్వడంతో మ్యాచ్ ఉత్కంఠగా మారింది. భారత విజయానికి చివరి 33 బంతుల్లో 33 పరుగులు చేయాల్సి రాగా.. అమన్‌జోత్ కౌర్(14 బంతుల్లో 3 ఫోర్లతో 20 నాటౌట్) దూకుడుగా ఆడి భారత విజయాన్ని లాంఛనం చేసింది. వరుసగా రెండు బౌండరీలు బాది విజయాన్ని అందించింది.

# సరికొత్త సృష్టించిన ఆస్ట్రేలియా



● 27 పరుగులకే విండీస్ ఆలౌట్
● 176 పరుగులతో తేడాతో ఓటమి
● ఆసీస్ చేతిలో 3-0 తేడాతో వైట్‌వాష్
● ఆరు వికెట్లు తీసిన మిచెల్ స్టార్క్
● జమైకా కింగ్‌స్టన్ వేదికగా మూడో టెస్ట్

ఆస్ట్రేలియా టీమ్ సరికొత్త సృష్టించింది. వెస్టిండీస్‌ను కేవలం 27 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇది టెస్ట్‌ల్లో రెండో అత్యల్ప స్కోరు. జమైకాలోని కింగ్‌స్టన్ వేదికగా మూడో టెస్ట్ (డే అండ్ నైట్)లో 175 పరుగులతో విజయం సాధించింది. దీంతో మూడు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌ను 3-0 తేడాతో క్లీన్ స్వీప్ చేసింది. మొదటి టెస్ట్‌లో 159 పరుగుల తేడాతో.. రెండవ టెస్ట్‌లో 133 పరుగుల తేడాతో గెలుపొందిన విషయం తెలిసిందే. ఇక కెరీర్‌లో వందో టెస్ట్ మ్యాచ్ ఆడుతున్న మిచెల్ స్టార్క్ భీకర బౌలింగ్‌తో విండీస్ బ్యాట్స్‌మెన్లను బెంబేలెత్తించాడు. స్టార్క్ 6 వికెట్లు తీయగా.. బోలాండ్ 3, హేజిల్‌వుడ్ ఒక వికెట్ తీశారు. ఆసీస్ బౌలర్లకు దెబ్బకు ఏకంగా ఏడుగురు వెస్టిండీస్ బ్యాట్స్‌మెన్ డకౌట్ అయ్యారు. గ్రేవిస్ అత్యధికంగా 11 పరుగులు చేయగా.. మైకేల్ లూయిస్, అల్జారీ జోసెఫ్ తలో 4 పరుగులు చేశారు.ఆస్ట్రేలియా తొలి ఇన్నింగ్స్‌లో 225 పరుగులు చేసింది. కామెరాన్ గ్రీన్ 46, స్టీవ్ స్మిత్ 48 పరుగులు మాత్రమే రాణించారు. విండీస్ తరుపున షమర్ జోసెఫ్ 4 వికెట్లు పడగొట్టగా.. జాడెన్ సీల్స్, జస్టిన్ గ్రీవ్స్ తలో మూడు వికెట్లు తీశారు. అనంతరం వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో 143 పరుగులకు ఆలౌట్ అయింది. జాన్ కాంప్‌బెల్ అత్యధికంగా 36 పరుగులు చేయగా.. షాయ్ హోప్ 23 పరుగులు చేశాడు. ఆసీస్ బౌలర్లలో స్కాట్ బోలాండ్ మూడు వికెట్లు, జోష్ హేజిల్‌వుడ్, పాట్ కమ్మిన్స్ చెరో రెండు వికెట్లు పడగొట్టారు. మిచెల్ స్టార్క్, బ్యూ వెబ్‌స్టర్‌కు తలో వికెట్ దక్కింది. ఆసీస్‌కు తొలి ఇన్నింగ్స్‌లో 82 పరుగుల ఆధిక్యం లభించింది.అనంతరం రెండో ఇన్నింగ్స్ ఆరంభించిన ఆస్ట్రేలియా.. 121 పరుగులకు ఆలౌట్ అయింది. కామెరాన్ గ్రీన్ అత్యధికంగా 42 పరుగులు చేయగా.. మిగిలిన బ్యాట్స్‌మెన్ విఫలమయ్యారు. వెస్టిండీస్ జట్టు తరపున అల్జారి జోసెఫ్ ఐదు వికెట్లు తీయగా.. షమర్ జోసెఫ్ నాలుగు వికెట్లు పడగొట్టారు. 204 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన విండీస్.. 14.3 ఓవర్లలో 27 పరుగులకే కుప్పకూలింది. 10 మంది బ్యాట్స్‌మెన్ రెండెంకెల స్కోరును దాటలేకపోయారు. స్టార్క్ 9 పరుగులు ఇచ్చి 6 వికెట్లు తీయగా.. బోలాండ్ హ్యాట్రిక్ వికెట్లు తీశాడు. 14వ ఓవర్‌లో వరుసగా మూడు వికెట్లు తీసి.. ఆసీస్ తరుపున టెస్ట్‌ల్లో హ్యాట్రిక్ సాధించిన పదో బౌలర్‌గా నిలిచాడు.స్టార్క్ కేవలం 15 బంతుల్లోనే 5 వికెట్లు పడగొట్టాడు. టెస్ట్ క్రికెట్ చరిత్రలో అత్యంత వేగంగా ఐదు వికెట్ల తీసిన బౌలర్‌గా నిలిచాడు. తన మొదటి ఓవర్ మొదటి బంతికే వికెట్ల వేట మొదలు పెట్టిన స్టార్క్.. వరుసగా బ్యాట్స్‌మెన్‌ను పెవిలియన్‌కు పంపించాడు. అంతకుముందు ఈ రికార్డు ఆస్ట్రేలియాకు చెందిన ఎర్నీ టోషాక్ (1947లో భారత్‌పై), ఇంగ్లాండ్‌కు చెందిన స్టువర్ట్ బ్రాడ్ (2015లో ఆస్ట్రేలియాపై), ఆస్ట్రేలియాకు చెందిన స్కాట్ బోలాండ్ (2021లో ఇంగ్లాండ్‌పై) పేరిట ఉంది. వీరు ఒక్కొక్కరు 19 బంతుల్లో ఐదు వికెట్లు పడగొట్టారు. ఇప్పుడు స్టార్క్ ఈ రికార్డును బ్రేక్ చేశాడు. తన వందో టెస్ట్‌లో మ్యాన్ ఆఫ్ ద మ్యాచ్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్‌గా నిలిచాడు.

# జడేజా రాణించినప్పటికీ ఫలితం లేకుండా పోయింది



ఐదు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌లో భాగంగా భారత్, ఇంగ్లాండ్ మధ్య జరిగిన మూడవ టెస్ట్ మ్యాచ్ లార్డ్స్‌లో జరిగింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు 22 పరుగుల తేడాతో విజయం సాధించింది. ఈ మ్యాచ్‌లో ఇంగ్లాండ్ జట్టు భారత్ గెలవడానికి 193 పరుగుల లక్ష్యాన్ని నిర్దేశించింది. కానీ ప్రతిస్పందనగా భారత జట్టు 170 పరుగులు చేసి ఆలౌట్ అయింది. రెండవ ఇన్నింగ్స్‌లో టీం ఇండియా బ్యాట్స్‌మెన్ ఎవరూ క్రీజులో ఉండి బ్యాటింగ్ చేయలేకపోయారు. దీంతో చివరికి ఓటమిని ఎదుర్కోవలసి వచ్చింది.ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి మొదట బ్యాటింగ్ చేయాలని ఇంగ్లాండ్ నిర్ణయించుకుంది. ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లాండ్ 387 పరుగులు చేయగలిగింది. ఇంగ్లాండ్ తరఫున జో రూట్ తొలి ఇన్నింగ్స్‌లో అత్యధికంగా 104 పరుగులు చేశాడు. అతనితో పాటు, జేమీ స్మిత్ 51 పరుగులు, బ్రైడాన్ కార్స్ 56 పరుగులు అందించారు. దీనికి ప్రతిస్పందనగా, టీం ఇండియా కూడా తొలి ఇన్నింగ్స్‌లో 387 పరుగులు చేయగలిగింది. తొలి ఇన్నింగ్స్‌లో భారత్ తరఫున కెఎల్ రాహుల్ సెంచరీ సాధించగా, అతనితో పాటు రిషబ్ పంత్ 74 పరుగులు, రవీంద్ర జడేజా 72 పరుగులు చేశారు. ఇంగ్లాండ్ జట్టు రెండో ఇన్నింగ్స్‌లో బ్యాటింగ్‌కు వచ్చినప్పుడు, వారి బ్యాట్స్‌మెన్ అక్కడ కూడా ప్రత్యేకంగా ఏమీ చేయలేకపోయారు. రెండో ఇన్నింగ్స్‌లో, ఇంగ్లీష్ జట్టు వరుసగా వికెట్లు కోల్పోతూనే ఉంది. అక్కడ కూడా జో రూట్ జట్టు తరపున అత్యధికంగా 40 పరుగులు చేశాడు. అతనితో పాటు కెప్టెన్ బెన్ స్టోక్స్ 33 పరుగులు, హ్యారీ బ్రూక్ 23 పరుగులు చేశాడు. రెండో ఇన్నింగ్స్‌లో భారత్ తరపున వాషింగ్టన్ సుందర్ అత్యధికంగా 4 వికెట్లు పడగొట్టాడు.

# వీరమల్లుతో వెలిగిన బుర్జ్ ఖలీఫా



పవన్ కళ్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న 'హరి హర వీరమల్లు' సినిమా ఈనెల 24న ప్రేక్షకుల ముందుకు రాబోతున్న విషయం తెల్సిందే. తెలుగుతో పాటు, తమిళ్, హిందీ ఇతర భాషల్లోనూ పాన్ ఇండియా రేంజ్‌లో విడుదల కాబోతున్న ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాలు పెద్దగా జరగడం లేదు అంటూ అభిమానులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. పవన్ కళ్యాణ్ షూటింగ్ పూర్తి చేయడమే గొప్ప విషయం అయింది. అలాంటిది ఆయన ప్రమోషన్స్‌కు హాజరు అవుతాడా అంటే ఖచ్చితంగా డౌటే అంటున్నారు. కనీసం ప్రీ రిలీజ్ ఈవెంట్‌కు అయినా ఆయన వస్తాడా అని అంతా ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. వీరమల్లు సినిమాకు సోషల్ మీడియాలో అభిమానులు ప్రచారం చేస్తున్నారు. దర్శకుడు జ్యోతికృష్ణ మీడియా సమావేశాలు ఏర్పాటు చేస్తున్నా పెద్దగా ప్రయోజనం ఉండటం లేదు, నిర్మాత ఎఎం రత్నం సైతం సినిమా ప్రమోషన్స్‌కు ప్రయత్నాలు చేస్తున్నాడు. హీరోయిన్‌గా నటించిన నిధి అగర్వాల్‌ను ముందు పెట్టి ప్రచారం చేసే ప్రయత్నాలు జరుగుతున్నాయి. మొత్తానికి వీరమల్లు సినిమాను జనాల్లోకి తీసుకు వెళ్లడం కోసం తీవ్రంగా ప్రయత్నాలు అయితే జరుగుతున్నాయి. తాజాగా ఈ సినిమా రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ పోస్టర్‌ను ప్రపంచంలోనే అత్యంత ఎత్తైన భవనం అయిన బుర్జ్ ఖలీఫాపై స్క్రీనింగ్ చేయడం ద్వారా అందరి దృష్టిని ఆకర్షించారు. బుర్జ్ ఖలీఫా పై అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్, సెలబ్రిటీల ఫోటోలు, ఇతరు ముఖ్య ఘట్టాలను స్క్రీనింగ్ చేయడం మనం చూస్తూ ఉంటాం.హరి హర వీరమల్లు సినిమాకు ఉన్న క్రేజ్ నేపథ్యంలో అక్కడ ప్రదర్శించడం అందరి దృష్టిని ఆకర్షించింది. సినిమా పబ్లిసిటీకి ఇది దోహద పడుతుంది. ఇప్పటికే సినిమా ట్రైలర్‌కి వచ్చిన పాజిటివ్ బజ్ నేపథ్యంలో సినిమాపై అంచనాలు పెరిగాయి. అంతకు ముందు వరకు ఈ సినిమా ఎలా ఉంటుందో అని పవన్ కళ్యాణ్ అభిమానులు సైతం అనుమానం వ్యక్తం చేశారు. ఆ తర్వాత వారే ట్రైలర్ అనుకున్నంత బ్యాడ్‌గా ఏమీ లేదు. కనుక సినిమా కూడా బాగానే ఉంటుందేమో అని అంటున్నారు. ఈ సినిమా పబ్లిసిటీ ఇంకాస్త జోరు పెంచితే, ఇతర సెలబ్రిటీలను అయినా ముందుకు తీసుకు వస్తే తప్పకుండా సినిమా భారీ వసూళ్లు

# సెన్సార్ బోర్డుపై అనురాగ్ కశ్యప్ విమర్శలు



సెన్సార్ బోర్డు ఫిల్మ్ సర్టిఫికేషన్ పై పెద్ద ఎత్తున విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. బాలీవుడ్ నటి శ్రేయ ధన్వంతరితో పాటు టాలీవుడ్ దర్శకుడు తరుణ్ భాస్కర్ తదితర సినీ ప్రముఖులు సెన్సార్ బోర్డు తీసుకుంటున్న నిర్ణయాలపై విమర్శలు గుప్పించారు. మలయాళ సినిమా 'జానకి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా విషయంలో సెన్సార్ బోర్డు అభ్యంతరం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. ఈ సినిమాలో హీరోయిన్ పాత్ర పేరు జానకి అని ఉండటం వల్ల అది సీతా దేవికి మరో పేరు అని ఆ పేరు తొలగించాలని సెన్సార్ బోర్డు కోరింది. దీంతో, సెన్సార్ బోర్డును తప్పుబడుతూ పలువురు విమర్శలు గుప్పించారు. తాజాగా ఇదే అంశంపై ప్రముఖ ఫిలింమేకర్, నటుడు అనురాగ్ కశ్యప్ మాట్లాడుతూ... కథలు రాసేటప్పుడు పురాణాల్లోని పేర్లను ఉపయోగించవద్దని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. దీని గురించి మనం ఆలోచించాలని... బతికున్న వ్యక్తుల పేర్లను పాత్రలకు ఎలాగో పెట్టలేము... ఇక మన పాత్రలకు XYZ, 123, ABC అనే పేర్లు పెట్టుకోవాలా అని ప్రశ్నించారు. సెన్సార్ బోర్డు మహారాష్ట్రలో ఉంటుందని... అక్కడ కూర్చున్న వారికి హిందీ సరిగా అర్థంకాదని... దీంతో కొన్ని పదాలను వారు తప్పుగా అర్థం చేసుకుని అభ్యంతరాలను వ్యక్తం చేస్తుంటారని చెప్పారు.

# కింగ్‌డమ్. అన్న అంటేనే..





విజయ్ దేవరకొండ కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం కింగ్‌డమ్.సత్యదేవ్, భాగ్యశ్రీ బోర్సే ముఖ్య పాత్రలు పోషిస్తున్న ఈ చిత్రానికి గౌతమ్ తిన్ననూరి దర్శకత్వం వహిస్తున్నా రు. శ్రీకర స్టూడియోస్ సమర్పణలో సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగ వంశీ, సాయి సౌజన్య ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్నారు. జూలై 31న ప్రేక్షకుల ముందుకు రానున్న 'కింగ్‌డమ్'పై భారీ అంచనాలు ఉన్నాయి. ఇప్పటికే విడుదలైన టీజర్, 'హృదయం లోపల' గీతం విశేషంగా ఆకట్టుకున్నాయి. తాజాగా ఈ చిత్రం నుంచి రెండవ గీతం 'అన్న అంటేనే' విడుదలైంది. 'కింగ్‌డమ్' నుంచి 'అన్న అంటేనే' గీతాన్ని బుధవారం సాయంత్రం విడుదల చేశారు నిర్మాతలు.ఉత్సాహవంతమైన గీతాలతో అందరినీ ఉర్రుతలూగిస్తున్న అనిరుధ్ రవిచందర్.. 'కింగ్‌డమ్' కోసం ఈ భావోద్వేగ గీతాన్ని స్వరపరిచారు. ఈ అద్భుతమైన గీతం హృదయాలను హత్తుకునేలా ఉంది. సోదరభావానికి ఒక వేడుకలా 'అన్న అంటేనే' గీతముంది. వినోదాన్ని అందించే పాటలు ఎన్నో ఉంటాయి. కానీ బంధాలను గుర్తుచేసే పాటలు, మనసుని తాకే పాటలు అరుదుగా వస్తాయి. అలాంటి అరుదైన గీతమే 'అన్న అంటేనే'. సోదరులుగా విజయ్ దేవరకొండ, సత్యదేవ్ కొత్తగా కనిపిస్తున్నారు. నిజ జీవితంలో అన్నదమ్ముల్లాగా తెరపై కనిపిస్తున్నారు. ఇద్దరూ తమదైన నటన, స్క్రీన్ ప్రెజెన్స్‌తో పాటలోని భావోద్వేగ లోతుని చక్కగా పండించారు.ఈ గీతం తోబుట్టువుల ప్రేమకు పరిపూర్ణమైన నివాళిలా ఉంది. 'అన్న అంటేనే' గీతాన్ని అనిరుధ్ స్వరపరచడంతో పాటు ఆలపించడం విశేషం. తనదైన సంగీతంతో, గాత్రంతో అనిరుధ్ మరోసారి కట్టిపడేశారు. వరుస బ్లాక్‌బస్టర్ గీతాలను అందిస్తూ, పాట పాటకు తన స్థాయిని పెం చుకుంటూ వెళ్తున్న అనిరుధ్.. ఇప్పుడు ఈ భావోద్వేగ గీతంతో కొత్త కోణాన్ని ఆవిష్కరించారు. కృష్ణకాంత్ అందించిన సాహిత్యం అందరినీ కదిలించేలా ఉంది. ప్రతిభగల దర్శకుడు గౌతమ్ తిన్ననూరి 'కింగ్‌డమ్' కోసం అద్భుతమైన కథను ఎంచుకొని, ఆ కథను అంతే అద్భుతంగా తెరపైకి తీసుకొచ్చి.. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందించడానికి సిద్ధమవుతున్నారు.

# 'స్పిరిట్' బ్యూటిఫుల్ ఫిలిమ్.. పుండు మీద కారం చల్లిన త్రిప్తి!



స్పిరిట్ కాస్టింగ్ ఎంపిక విషయంలో దీపికతో సందీప్ వంగా విభేధాల గురించి చాలా చర్చ సాగుతోంది. దీపిక యారొగెన్సీ కారణంగా అవకాశం కోల్పోయిందని చాలా మంది భావిస్తున్నారు. ఇది కేవలం ఎనిమిది గంటల పనిదినం లేదా అదనపు పారితోషికం, లాభాల్లో వాటా కోరడం వంటి చిన్న విషయాలే కాదు... అంతకుమించి దీపిక ఫెమినిజాన్ని, బాసిజాన్ని ప్రదర్శించి చివరికి గొప్ప అవకాశం కోల్పోయిందని చెబుతున్నారు. ఇదిలా ఉండగానే పుండు మీద కారం చల్లినట్టు ఇప్పుడు త్రిప్తి దిమ్రీ లైన్ లో కొచ్చింది. ఈ బ్యూటీ చాలా సింపుల్ గా స్పిరిట్ గురించి ఒక కామెంట్ చేసింది. స్పిరిట్ బ్యూటిఫుల్ ఫిలిం! ఇందులో నేను నటిస్తున్నాను అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం మరో సౌత్ హీరో విశాల్ సరసన నటిస్తున్నానని పేర్కొన్న త్రిప్తి దిమ్రీ, ఆ సినిమా రిలీజ్ కి వస్తున్నందున దానిపైనే పూర్తిగా దృష్టి పెట్టానని తెలిపింది. ఆ తర్వాత వంగాస్ స్పిరిట్‌లో నటిస్తున్నానని తెలిపిన త్రిప్తి, ఇది బ్యూటిఫుల్ ఫిలిం అని పేర్కొంది. ఇదివరకూ వచ్చిన కథనాల ప్రకారం.. సెప్టెంబర్ లో స్పిరిట్ షూటింగ్ ప్రారంభం కానుంది. నిర్మాత ప్రణయ్ వంగా ఇప్పటికే దీనిని ఖరారు చేసారు. తాజా ఇంటర్వ్యూలో దీపిక ఎగ్జిట్ కి కారణం ఏమిటో ప్రస్తావించకుండానే .. బ్యూటిఫుల్ ఫిలింలో దీపిక అవకాశం కోల్పోయిందని చెప్పకనే చెప్పింది త్రిప్తి దిమ్రీ.



# రెండేళ్ల గ్యాప్ ..!

మెగా ఫ్యామిలీ నుంచి హీరోగా తెలుగు ప్రేక్షకులకు పరిచయం అయిన సాయి దుర్గ తేజ్ కెరీర్ ఆరంభంలో బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేశాడు. 2014లో పిల్లా నువ్వు లేని జీవితం సినిమాతో టాలీవుడ్‌లో అడుగు పెట్టిన సాయి తేజ్ ఏడాదికి రెండు మూడు సినిమాల చొప్పున చేస్తూ వచ్చాడు. 2015లో రేయ్, సుబ్రమణ్యం ఫర్ సేల్, 2016లో సుప్రీం, తిక్క, 2017లో విన్నర్, నక్షత్రం, జవాన్ సినిమాలను ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చాడు. 2020 వరకు ఈయన వరుస సినిమాలతో బాక్సాఫీస్ వద్ద సందడి చేస్తూనే వచ్చాడు. కానీ ఈ మధ్య కాలంలో ఈ మెగా హీరో సినిమాలు చూద్దామన్నా కనిపించడం లేదు. 2023లో చివరగా బ్రో సినిమాతో ఈ మెగా హీరో వచ్చాడు. పవన్ కళ్యాణ్ హీరోగా నటించిన బ్రో సినిమాలో సాయి దుర్గ తేజ్ ముఖ్య పాత్రలో నటించాడు. ఆ సినిమా బాక్సాఫీస్ వద్ద పెద్దగా ఆడలేదు. ఆ సినిమా తర్వాత సాయి తేజ్ వెంటనే సినిమాను కమిట్ కాలేదు. విరూపాక్ష సినిమాతో వంద కోట్ల క్లబ్‌లో చేరిన సాయి తేజ్ ఆ రేంజ్ సినిమా కోసం చాలా వెయిట్ చేశాడు. ఎట్టకేలకు సంబరాల యేటి గట్టు అనే సినిమాను మొదలు పెట్టాడు. ఆ సినిమా షురూ అయ్యి చాలా కాలం అయింది. ఈ ఏడాది ప్రథమార్థంలోనే సినిమా విడుదల చేయాలని భావించినప్పటికీ సాధ్యం కాలేదు. మొన్నటి వరకు సినిమాను సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో విడుదల చేయాలని భావిస్తున్నట్లు మేకర్స్ చెబుతూ వచ్చారు. కానీ ఇప్పుడు ఈ ఏడాదిలోనే సినిమా విడుదల సాధ్యం అయ్యేలా లేదు. సినీ వర్గాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం సంబరాల యేటి గట్టు సినిమా విడుదల తేదీని మార్చబోతున్నారు. షూటింగ్ చివరి దశకు చేరుకున్నా కూడా విడుదల విషయంలో ఆచితూచి వ్యవహరిస్తున్నారు. సోలో రిలీజ్ కోసం కాస్త ఎక్కువ సమయం వేచి చూడాలని భావిస్తున్నారు. ఇప్పటికే సాయి దుర్గ తేజ్ సినిమా వచ్చి చాలా కాలం అయింది. ఇప్పటి వరకు ఆయన నుంచి సినిమాలు మాత్రం రాలేదు. సాయి దుర్గ తేజ్ సినిమా వచ్చి రెండేళ్లు దాటినా ఇప్పటి వరకు కొత్త సినిమాను విడుదల చేయక పోవడంతో మెగా ఫ్యాన్స్‌తో పాటు, రెగ్యులర్ ప్రేక్షకులు, మీడియా సర్కిల్స్ వారు ఈ మెగా హీరోపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.




# అమెరికాలో 'శంభాల' హవా..

## టీజర్ తోనే స్ట్రాంగ్ బజ్!

యంగ్ హీరో ఆది సాయికుమార్ తనదైన నటనతో వెరియేషన్ పాత్రల్లో కనిపిస్తూ అభిమానులకు మరింత దగ్గరయ్యే ప్రయత్నం చేస్తున్నారు. ఇటీవల అతను ఎంచుకుంటున్న కథలు, కథానాయికలు కొత్తగా ఉండడమే కాకుండా, మార్కెట్లో తనకంటూ ఒక ప్రత్యేకమైన స్థానం సంపాదించేందుకు ప్రయత్నిస్తున్నాడు. ఇప్పుడు నటిస్తున్న శంభాల: ఎ మిస్టికల్ వరల్డ్ సినిమా టీజర్‌కు విదేశీ తెలుగు సభలో అద్భుత స్పందన లభించింది. ఈ సినిమాకు సంబంధించి పోస్టర్లు ఇప్పటికే సోషల్ మీడియాలో మంచి వైరల్ ట్రాక్ రికార్డు అందుకున్నాయి. ఈ చిత్రాన్ని యుగంధర్ ముని దర్శకత్వంలో షైనింగ్ పిక్చర్స్ బ్యానర్‌పై మహీధర్ రెడ్డి, రాజశేఖర్ అన్నభీమోజు నిర్మిస్తున్నారు. సినిమా పక్కా సూపర్ నేచురల్ థ్రిల్లర్ నేపథ్యంలో సాగనుందని టీజర్ ద్వారా ఒక క్లారిటి అయితే ఇచ్చేశారు. ఆది పాత్రలో అంతరంగిక పోరాటం, విజువల్స్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అన్నీ ప్రేక్షకుల మనసును ఆకట్టుకుంటున్నాయి. ఇటీవల విడుదలైన మేకింగ్ వీడియో కూడా సినిమాపై అంచనాలను పెంచింది. తాజాగా అమెరికాలో జరిగిన ప్రముఖ తెలుగు సంఘం నార్త్ అమెరికా తెలుగు సొసైటీ 2025 ఈవెంట్‌లో 'శంభాల' టీజర్‌ను ప్రదర్శించడం హైలైట్‌గా మారింది. టాలీవుడ్ ప్రముఖులు అల్లు అర్జున్, సమంత, శ్రీలీల, సుకుమార్ ఈ వేడుకలో పాల్గొనగా, సంగీత దర్శకుడు ఎస్ థమన్ లైవ్ స్టేజ్ పర్ఫామెన్స్ ఇచ్చారు. అదే సమయంలో థమన్ తాను ఆలపించిన నేపథ్య సంగీతంతో 'శంభాల' టీజర్‌ను ప్రదర్శించడం ప్రేక్షకులను ఆహ్లాదానికి గురిచేసింది. ఆదిని చూసి అందరూ చప్పట్లతో మద్దతు ఇచ్చారు.

Editer : Gunnala Anil Reddy, Address : Krushi Nagar, Sharelingampalli Mandalam, Ranga Reddy(Dist) Telangana Cell : 9705043131,8096660656